News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :73 | ఖమ్మం | బుధవారం, ఏప్రిల్ 30, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## అసమర్థత.. అవినీతితోనే కాళేశ్వరం కూలింది

- లోపాలను బయటపెట్టిన ఎన్డీఎస్ఏ నివేదిక
- డీపీఆర్ కోసం ఓ పెద్దమనిషి తొందరపెట్టారు
- మేడిగడ్డ కట్టింది, కూలింది భారాస హయాంలోనే
- పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో మంత్రి ఉత్తమ్



హైదరాబాద్: "గత భారాస ప్రభుత్వం అవినీతి, అసమర్థతతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. నిర్మాణంలో డిజైన్లు, కన్‌స్ట్రక్షన్, నిర్వహణ లోపాలు పెద్ద ఎత్తున ఉన్నాయని, వీటివల్లే మేడిగడ్డ బ్యారేజీ కుంగటంతోపాటు.. ఇతర బ్యారేజీల్లో లోపాలు బయటపడ్డాయని సాక్షాత్తు దేశవ్యాప్తంగా ఆనకట్టలను పర్యవేక్షించే జాతీయ ఆనకట్టల భద్రత పర్యవేక్షణ సంస్థ (ఎన్డీఎస్ఏ) తన నివేదికలో వెల్లడించింది. రూ.లక్ష కోట్ల ప్రజాధనం దుర్వినియోగానికి బాధ్యులైన అధికారులు, గత ప్రభుత్వంలోని పెద్దలపై మా సర్కారు చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది" అని నీటిపారుదలశాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్డీఎస్ఏ తుది నివేదికలోని అంశాలపై మంత్రి మంగళవారం సచివాలయంలో మీడియాకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి, ఎంపీ బలరాం నాయక్‌తో కలిసి ఉత్తమ్ మాట్లాడారు.

**బ్యారేజీ స్థలం మార్పు ఘోర తప్పిదం**

"ఉమ్మడి రాష్ట్రంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును కాదని..

వివరాలు 2లో..



# భద్రత కట్టుదిట్టం చేయండి

- విభాగాల వారీగా బాధ్యులను నియమించాలె చారిత్రక కట్టడాలను సందర్శించేందుకు ఏర్పాట్లు చేయండి
- పార్టిసిపేంట్స్కు ఎలాంటి అసౌకర్యం కలుగొద్దు
- సిటీ బ్యూటిఫికేషన్ పై దృష్టి పెట్టండి
- మిస్ వరల్డ్ పోటీల ఏర్పాట్లపై సమీక్షలో సీఎం

వివరాలు 2లో..

ప్రతిష్ఠాత్మక మిస్ వరల్డ్ - 2025 పోటీలకు హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. పోటీల నిర్వహణకు సంబంధించి జరుగుతున్న సన్నాహక పనులను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. మే 10వ తేదీ నుంచి మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో, పోటీల్లో పాల్గొనేవారికి, హాజరయ్యే దేశ, విదేశీ అతిథులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను

## సింహాద్రి అప్పన్న చందనోత్సవంలో అపశ్రుతి.. గోడకూలి ఏడుగురు భక్తులు మృతి



సింహాచలం: విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో అపశ్రుతి చోటుచేసుకుంది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడంతో ఏడుగురు మృతి చెందారు. నలుగురికి తీవ్ర

వివరాలు 2లో..

## నేడు తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు




- మధ్యాహ్నం 1 గంటకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి విడుదల
- మార్చి 21 - ఏప్రిల్ 4 వరకు జరిగిన పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరు
- ఈసారి మార్కుల మెమోలో గ్రేడ్‌లతో పాటు సబ్జెక్టుల వారీగా మార్కులు
- కో-కరిక్యులర్ యాక్టివిటీస్‌కు కూడా గ్రేడ్‌లు కేటాయింపు

వివరాలు 2లో..

## అవి పట్టా భూములే

**భూదాన్ భూములంటూ.. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేయండి**

**హైకోర్టులో ఐపీఎస్‌ల అప్పీళ్లు.. నేడు విచారణ**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామంలోని సర్వే నంబర్ 194లో తాము కొనుగోలు చేసిన భూములు భూదాన్‌వి కాదని, పట్టా భూములేనంటూ పలువురు ఐపీఎస్‌లు హైకోర్టుకు నివేదించారు. ఈ సర్వే నంబరులో 16, 20, 18 గుంటల విస్తీర్ణాలతో కొనుగోలు చేశామన్నారు. దీనికి సంబంధించిన విక్రయ ఒప్పందపత్రాలు కూడా ఉన్నాయని తెలిపారు. నాగారం గ్రామంలో సర్వే నం.181, 182, 194, 195లలో భూదాన్ భూములకు సంబంధించి పలువురు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్‌లతో సహా ఉన్నతాధికారుల పాత్రపై ఆరోపణల నేపథ్యంలో ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చాలంటూ సింగిల్ జడ్జి ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను పలువురు అధికారులు తాజాగా సవాల్ చేశారు. ఈ మేరకు ఐపీఎస్‌లు రవిగుప్తా, తరుణ్‌జోషి, బి.కె.రాహుల్ హెగ్డే, జితేందర్ కుమార్ గోయల్ భార్య రేణుగోయల్, ఐఏఎస్ జనార్దన్‌రెడ్డి

వివరాలు 2లో..

## రూ.లక్ష కోట్లు వృథా అయితే.. నీళ్లెలా వస్తున్నాయి?

- కొండపోచమ్మ, మల్లన్నసాగర్‌లు కాళేశ్వరంలో భాగం కావా?
- ఖర్చు రూ.90 వేల కోట్లయితే.. రూ.లక్షల కోట్ల నష్టమెలా?
- మేడిగడ్డలో అవినీతి జరిగిందని ఎన్డీఎస్ఏ ఎక్కడా చెప్పలేదు
- దానికి త్వరగా మరమ్మతులు చేయండి: హరీశ్‌రావు
- మంత్రి ఉత్తమ్ వ్యాఖ్యలపై హరీశ్‌రావు ధ్వజం



హైదరాబాద్: "కాళేశ్వరం అంటే మూడు బ్యారేజీలు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంప్‌హౌస్‌లు, 16 రిజర్వాయర్లు, 203 కిలోమీటర్ల టన్నెల్, 231 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్... ఇవన్నీ బాగున్నాయి. కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ నుంచి ఇప్పటికీ సాగునీరు వస్తోంది. ఇవన్నీ కాళేశ్వరంలో భాగం కాదా? అసలు కాళేశ్వరం నిర్మాణానికి అయిన ఖర్చే రూ.90 వేల కోట్లయితే.. మరి రూ.లక్ష కోట్లు వృథా ఎలా అయినట్లు? అదే నిజమైతే నీళ్లు ఎలా వస్తున్నాయి?" అని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై


వివరాలు 2లో..

## 25 ఎంపీ స్థానాలకు పరిశీలకులను నియమించిన జగన్

- పార్టీ పునర్ నిర్మాణంపై జగన్ ఫోకస్
- ఇప్పటికే పలు మార్పులు, చేర్పులు
- తాజాగా పార్లమెంటు పరిశీలకుల జాబితా విడుదల చేసిన వైసీపీ హైకమాండ్


వివరాలు 2లో..

వైసీపీ అధినేత జగన్ పార్టీ పునర్ నిర్మాణంపై తీవ్రస్థాయిలో దృష్టి సారించారు. గత కొన్ని రోజులుగా పార్టీలో సంస్థాగతంగా మార్పులు, చేర్పులు, కొత్త నియామకాలు చేపడుతున్నారు. తాజాగా, ఏపీలోని 25 పార్లమెంటు నియోజకవర్గాలకు పరిశీలకులను నియమించారు. ఈ మేరకు వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది.



## కరెంటు ఛార్జీల పెంపు లేదు

- టారిఫ్ ఉత్తర్వు జారీచేసిన ఈఆర్‌సీ ఛైర్మన్ జస్టిస్ నాగార్జున్
- ఆర్థికలోటు రూ.20,151 కోట్లు ఉంటుందని డిస్కంల పిటిషన్
- విచారణ జరిపి రూ.13,499 కోట్లుగా నిర్ధారణ
- ఆ మొత్తాన్ని రాయితీగా ఇస్తామన్న ప్రభుత్వం



హైదరాబాద్: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో కరెంటు ఛార్జీల పెంపు లేదని, పాత పద్ధతిలోనే యథాతథంగా వసూలు చేయాలని డిస్కంలను రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్‌సీ) ఆదేశించింది. ఈమేరకు కరెంటు ఛార్జీల టారిఫ్ ఉత్తర్వును మంగళవారం మండలి కార్యాలయంలో ఈఆర్‌సీ ఛైర్మన్ జస్టిస్ డి.నాగార్జున్ విడుదల చేశారు.

వివరాలు 2లో..

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు తీపి కబురు చెప్పిన ఏపీ ప్రభుత్వం

- ఏపీలో కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీస్ ఏడాది పొడిగింపు
- 2026 మార్చి 30 వరకు కొనసాగింపునకు ప్రభుత్వం నిర్ణయం
- ఆర్థిక శాఖ అనుమతితో నియామకం అయిన వారికే వర్తింపు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఊరట కల్పించే నిర్ణయం తీసుకుంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవా కాలాన్ని మరో సంవత్సరం పాటు పొడిగిస్తూ

వివరాలు 2లో..

## నేడు విజయవాడకు వెళుతున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

- టీడీపీ నేత దేవినేని ఉమా కుమారుడి వివాహ వేడుకకు వెళ్లనున్న రేవంత్
- గత వారం రేవంత్ నివాసానికి వెళ్లి పెళ్లికి ఆహ్వానించిన దేవినేని ఉమా
- వివాహ వేడుకలో చంద్రబాబును రేవంత్ కలిసే అవకాశం



వివరాలు 2లో..

## మధుసూదన్ భార్య ఆ దాడిని వివరిస్తుంటే తట్టుకోలేకపోయాము

- ఇటీవల జమ్మూకశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రదాడి
- కావలికి చెందిన జనసేన సభ్యుడు సోమిశెట్టి మధుసూదన్ మృతి
- నివాళి కార్యక్రమం నిర్వహించిన జనసేన హైకమాండ్
- పాల్గొన్న పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్



వివరాలు 2లో..

# అవి పట్టా భూములే

- మొదటి పేజీ తరువాయి

కుమారుడు రాహుల్ బుసిరెడ్డి, ఐపీఎస్‌లు మహేశ్ భగవత్, సౌమ్య మిశ్ర, స్వాతి లక్రా, ఉమేశ్ షరాఫ్ భార్య రేఖ షరాఫ్‌లతోపాటు ప్రైవేటు వ్యక్తి వీరన్నగారి గౌతంరెడ్డి హైకోర్టులో వేర్వేరుగా 4 అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై సీజే ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టనుంది.

**'భూదాన్ జాబితాలో 194 సర్వే నంబరు లేదు'**

నాగారం గ్రామంలోని భూదాన్ భూముల్లో అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులకు ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో సీబీఐ, ఈడీలతో దర్యాప్తు జరిపించాలని కోరుతూ మహేశ్వరం మండలానికి చెందిన బిర్ల మల్లేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో ప్రతివాదులైన ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, పలువురు ప్రైవేటు వ్యక్తులకు నోటీసులు జారీ చేయడంతోపాటు సర్వే నం.181, 182, 194, 195లోని భూములను నిషేధిత జాబితాలో చేర్చాలంటూ సింగిల్ జడ్జి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. తమతోపాటు భూమి యజమానులకు నోటీసులు జారీ చేసి వివరణ తీసుకోకుండానే సింగిల్ జడ్జి ఏకపక్షంగా ఉత్తర్వులు జారీ చేశారంటూ అప్పీలుదారులు పేర్కొన్నారు. తాను అధికారులకు సమర్పించిన వినతిపత్రాలపై దర్యాప్తునకు సంబంధించి నివేదికలు తెప్పించేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని పిటిషనర్ అభ్యర్థించారని, అయితే దీనికి మించి ఉపశమనం కలిగిస్తూ సింగిల్ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారన్నారు. 194, 195 సర్వే నంబర్లలో 30 ఎకరాలుండగా, అందులోని భూములను కొనుగోలు చేశామన్నారు. భూదాన్ భూములను ప్రైవేటు భూములుగా మార్చారన్న ఆరోపణలు అవాస్తవమన్నారు. 2023 నవంబరులో తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు జారీ చేసిన ప్రొసీడింగ్స్‌లో.. సర్వే నం.181లోని 50 ఎకరాలను భూదాన్ భూమిగా పేర్కొందన్నారు. బోర్డు పేర్కొన్న జాబితాలో సర్వే నం.194 లేదన్నారు. 2019 ఫిబ్రవరిలో సర్వే నం.194, 195ల్లోని (సర్వే నం.195/2లో 95.25 ఎకరాలు మినహా) భూములను పట్టా భూములుగా పేర్కొంటూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్స్ జారీ చేశారన్నారు. పిటిషనర్ ఈ ప్రొసీడింగ్స్‌కు సంబంధించిన పత్రాలను సింగిల్ జడ్జికి సమర్పించలేదన్నారు. ఈ భూమికి సంబంధించి పిటిషనర్ మల్లేశ్ తల్లి కూడా కొన్ని విక్రయ ఒప్పందాలు చేశారని పేర్కొన్నారు.

# మధుసూదన్ భార్య ఆ దాడిని వివరిస్తుంటే తట్టుకోలేకపోయాము

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పో యిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు సో మిశెట్టి మధుసూదన్ రావుకు జనసేన అగ్రనే తలు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్ర మంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొన్నారు. మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, పహల్గామ్ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సామాన్య అరటి పండ్ల వ్యాపారి కుటుంబంలో పుట్టి, కష్టపడి చదివి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా మంచి జీవితం గడుపుతున్న మధుసూదన్ రావు ఉగ్రవాదుల దాడిలో మరణించడం అత్యంత బాధాకరమని న్నారు. దాడి జరిగిన తీరును ఆయన భార్య వివరిస్తుంటే తట్టుకోలేకపోయానని ఆవేదన చెందారు. ఈ ఘటన జరిగిన వెంటనే పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు మూడు రోజుల పాటు సంతాప దినాలుగా ప్రకటించామని నాదెండ్ల తెలిపారు. మృతుడి ఆత్మశాంతికి వివిధ కార్యక్రమాల ద్వారా నివాళు లర్పించామని, భారతీయుల ఐక్యతను చాటేందుకు మానవహారం కూడా నిర్వహించామని వివరించారు. పార్టీ శ్రేణులలో జాతీయవాదాన్ని పెంపొందించేలా పవన్ కల్యాణ్ పార్టీని నిర్మించారని పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కచ్చితంగా దీటైన, బలమైన సమాధానం ఇస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# నేడు తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు

తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి పరీక్ష ఫలితాలు రేపు (బుధవారం) విడుదల కానున్నాయి. ఈ ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు మధ్యాహ్నం ఒంటి గంటకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో విడుదల చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం ఒక ప్రకటన విడుదల చేసింది. తెలంగాణలో పదో తరగతి పరీక్ష ఫలితాల కోసం లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షలకు సుమారు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఇప్పటికే జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ పూర్తి కావడం, నూతన విధానంలో మార్కుల మెమోల జారీపై స్పష్టత రావడంతో ఫలితాల విడుదలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**మార్కుల మెమోలో మార్పులు**

ఈ సంవత్సరం నుంచి పదో తరగతి మార్కుల మెమోల విధానంలో ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన మార్పులు చేసింది. గతంలో కేవలం సబ్జెక్టుల వారీగా గ్రేడ్లు, సీజీపీఏ మాత్రమే ఇచ్చేవారు. అయితే, ఇక నుంచి విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ అసెస్‌మెంట్ మార్కులను విడివిడిగా చూపించడంతో పాటు, మొత్తం మార్కులు, గ్రేడ్‌లను కూడా మెమోలో పొందుపరచనున్నారు. అలాగే, విద్యార్థి ఉత్తీర్ణత (పాస్/ఫెయిల్) వివరాలను కూడా స్పష్టంగా పేర్కొంటారు. బోధనేతర కార్యక్రమాల్లో (కో-కరిక్యులర్ యాక్టివిటీస్) విద్యార్థుల ప్రతిభకు కూడా గ్రేడ్లు ఇవ్వనున్నారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ వంటి నాలుగు విభాగాలకు సంబంధించిన గ్రేడ్లను కూడా మార్కుల మెమోలో ముద్రించనున్నట్లు అధికారులు తెలిపారు.

# కరెంటు ఛార్జీల పెంపు లేదు

- మొదటి పేజీ తరువాయి

ఈ ఉత్తర్వు గురువారం (మే 1) నుంచి అమల్లోకి వస్తుందని ప్రకటించారు. రాష్ట్రంలోని రెండు డిస్కంలు, రాజన్న సిరిసిల్లలోని సెస్‌తో కలిపి మొత్తం మూడు విద్యుత్ సంస్థల ఆర్థికలోటు రూ.13,499.41 కోట్లు ఉంటుందని ఈఆర్సీ తేల్చింది. ఈ ఏడాది ఆర్థికలోటు రూ.20,151 కోట్లు ఉంటుందని గత నవంబరులో డిస్కంలు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ జరపగా.. అంతకు రూ.6,652 కోట్లు తక్కువగా రూ.13,499.41 కోట్లు ఉంటుందని వెల్లడైనట్లు ఛైర్మన్ తెలిపారు. వ్యవసాయ కరెంటు వినియోగం ఎక్కువగా ఉంటుందని భావించి డిస్కంలు ఎక్కువ లోటు చూపాయని, కానీ అంత ఉండదని ఈఆర్సీ విచారణలో నిర్ధారించినట్లు వివరించారు. మొత్తం ఆర్థికలోటు తీర్చడానికి రూ.13,499.41 కోట్లను రాయితీగా విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం రాతపూర్వకంగా తెలిపినందున ఛార్జీల పెంపునకు అనుమతించడం లేదని జస్టిస్ నాగార్జున్ వివరించారు.

**ఉత్తర్వులోని ముఖ్యాంశాలు...**

గృహ వినియోగ కరెంటు ఛార్జీల్లో రాయితీలకు రూ.1,896.81 కోట్లు, వ్యవసాయానికి ఉచితంగా ఇస్తున్నందుకు మరో రూ.11,602.60 కోట్లు ఇస్తామని ప్రభుత్వం వివరించింది. గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఇచ్చిన రాయితీ సొమ్ముకన్నా ఇది 1999.89 కోట్లు (17.4%) అధికం.

గృహజ్యోతి పథకంలో 50,52,167 ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకు ఇస్తున్న ఉచిత కరెంటు కోసం ఈ ఏడాది ప్రభుత్వం రూ.1,922 కోట్లను చెల్లించనుంది.

విద్యుత్ వాహనాల(ఈవీ) ఛార్జింగ్ స్టేషన్ కాంట్రాక్టులోడు పరిమితి ఇంతకాలం 56 కిలోవాట్లు ఉండగా దానిని 150 కిలోవాట్లకు పెంచడానికి ఈఆర్సీ అనుమతించింది.

గ్రిడ్ సపోర్టు రుసుం ప్రస్తుతం నెలకు కిలోవాట్‌కు రూ.18.48 ఉండగా.. మే 1 నుంచి రూ.20.04కి పెంచడానికి అనుమతించింది.

ఓపెన్ యాక్సెస్ వినియోగదారులు 24 గంటల ముందు నోటీసు ఇవ్వకుండా... కాంట్రాక్టు డిమాండుకన్నా అదనంగా కరెంటు వాడుకుంటే 10% అదనంగా ఛార్జీలను వసూలుచేస్తారు.

**కరెంటు ప్రమాదాలపై అవగాహన పెరగాలి**

కరెంటు ప్రమాదాల్లో ముఖ్యంగా యువత ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రజలకు అవగాహన కల్పించాలని డిస్కంలకు సూచించినట్లు జస్టిస్ నాగార్జున్ చెప్పారు. యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం నిర్మాణం 2026 జనవరి నాటికి పూర్తవుతుందని, అప్పటివరకూ పూర్తిగా 4 వేల మెగావాట్ల కరెంటు రాదని, దానిని పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. పగటిపూట సౌరవిద్యుత్ ఉత్పత్తి ఎక్కువగా ఉంటున్నందున, రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉన్నట్లు కనిపిస్తోందని, కానీ రాత్రిపూట థర్మల్ విద్యుత్ ఎక్కువగా అవసరమని.. డిస్కంలు బయట కొనాల్సి వస్తుందని తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే 2030 నాటికి రాష్ట్రంలో కరెంటు కొరత ఏర్పడుతుందన్నారు. దాన్ని అధిగమించడానికి కొత్త విద్యుత్కేంద్రాలతో కొనుగోలు ఒప్పందాలు చేసుకోవాలన్నారు.

# అసమర్థత.. అవినీతితోనే కాళేశ్వరం కూలింది

- మొదటి పేజీ తరువాయి

కేసీఆర్ ప్రభుత్వం కమీషన్ల కోసం బ్యారేజీని మేడిగడ్డకు మార్చింది. ఐదుగురు సభ్యుల విశ్రాంత ఇంజినీర్ల సంఘం కూడా మేడిగడ్డ వద్దని, తుమ్మిడిహెట్టి మేలని చెప్పినా వినకుండా రూ.80 వేల కోట్లతో కాళేశ్వరం చేపట్టారు. బ్యారేజీ స్థలాన్ని మార్చి దేశచరిత్రలో ఎన్నడూ లేనంత ఘోర విపత్తును సృష్టించి భారాస పాలకులు అపఖ్యాతిని మూటగట్టుకున్నారు" అని పేర్కొన్నారు.

**కాంగ్రెస్ వచ్చాక జరిగినవి కాదు కదా..**

"మేడిగడ్డ బ్యారేజీ భారాస అధికారంలోనే నిర్మించగా.. వారి హయాంలోనే కూలిపోయింది. అందుకు డిజైన్లు, నిర్మాణపరమైన లోపాలే కారణమని వారి ప్రభుత్వం ఉన్నప్పుడే ఎన్డీఎస్ఏ తొలి నివేదికలో వెల్లడించింది. ఇప్పుడు పూర్తిస్థాయి నివేదికలోనూ అవే వివరాలను స్పష్టంగా పేర్కొంది. బ్యారేజీలకు సంబంధించిన ఏ ఘటనా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జరిగినవి కాదు కదా. అది ఎన్డీఏ నివేదిక అంటూ భారాస నాయకులు విమర్శిస్తుండటం దారుణం. పార్లమెంటు చట్టం ద్వారా ఏర్పడిన ప్రామాణిక సంస్థ ఎన్డీఎస్ఏ అని గుర్తుంచుకోవాలి. 2023, అక్టోబరు 21న మేడిగడ్డ ఏడో బ్లాకులో కుంగుబాటు చోటుచేసుకోగా.. 25న ఎన్డీఎస్ఏ, ఈఎన్సీ (ఓఅండ్ఎం) పియర్స్‌ను సందర్శించి సమావేశం నిర్వహించారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని రామగుండం ఈఎన్సీ 28న ఎన్డీఎస్ఏను కోరారు. నవంబరు 1న ఎన్డీఎస్ఏ ప్రాథమిక సమాచారం ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తితో 2024, ఫిబ్రవరి 23న ఆ సంస్థ కమిటీని ఏర్పాటు చేసింది. 2025, ఏప్రిల్ 24న ఎన్డీఎస్ఏ తుది నివేదికను అందజేసింది"అని మంత్రి వివరించారు.

**బాధ్యులపై తప్పనిసరిగా చర్యలు**

ఎన్డీఎస్ఏ నివేదికను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు అందజేయనున్నామని, బాధ్యులపై తప్పనిసరిగా చర్యలుంటాయని ఉత్తమ్ తెలిపారు. ఎన్డీఎస్ఏ ఇన్వెస్టిగేషన్స్ చేస్తుండగానే మేడిగడ్డ గోతులను గ్రౌటింగ్ చేయడంతో సమగ్ర అధ్యయనానికి వీలు లేకుండా పోయిందని ఆ సంస్థ పేర్కొన్న విషయంపై ప్రశ్నించగా.. వరదల నుంచి బ్యారేజీని కాపాడేందుకే ఆ ప్రక్రియ చేపట్టామని మంత్రి సమాధానమిచ్చారు.

"కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమైన ఆరు నెలల తరువాత ప్రాజెక్టు సమగ్ర నివేదిక (డీపీఆర్) సీడబ్ల్యూసీకి అందజేయడం సిగ్గుచేటు కాదా? డీపీఆర్ రూపకల్పనకు ఏడాదైనా సమయం తీసుకోకుండా నాలుగు నెలల్లోనే పూర్తి చేసేలా ఒక పెద్దమనిషి తొందర పెట్టారు. ఇతర దేశాల్లో ఇంత మానవ తప్పిదాలు జరిగితే ఒప్పుకొంటారా?

డీపీఆర్‌లో పేర్కొన్నదానికి విరుద్ధంగా.. అన్నారం 2.2 కి.మీ., సుందిళ్ల 5.4 కి.మీ. దిగువకు మార్చారు. బోర్ రంధ్రాలు వేసి భూ పరీక్షలు ఒకచోట చేసి, మరోచోట నిర్మాణాలు చేపట్టారంటే వారిని ఏమనాలి? హైపవర్ కమిటీ నిర్ణయం మేరకు నిర్మాణాలు జరిగాయి.

సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ (సీడీవో) నదిపై తేలే నిర్మాణానికి డిజైన్ ఇస్తే మరొకటి నిర్మించారు. బ్యారేజీ అంటే రెండు, మూడు టీఎంసీలు నిల్వ చేసుకోవాల్సింది పోయి 10 టీఎంసీలకు పైగా నిల్వ ఉండేలా నిర్మించారు. నీటిని నిల్వ చేయడం, విడుదల చేయడం అంతా పై నుంచి ఆదేశాలు వస్తేనే చేసేవాళ్లమని ఇంజినీర్లు చెప్పారు. నిర్మాణాల నుంచి నిర్వహణ వరకు నాటి ప్రభుత్వ పాలకులు మితిమీరి జోక్యం చేసుకోవడం నష్టానికి కారణమైంది.

2019లో ప్రాజెక్టు ప్రారంభం సందర్భంగా బ్యారేజీల దిగువన నిర్మాణాలు కొట్టుకుపోయినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. నాడే మరమ్మతులు చేసినా ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదేమో" అని ఉత్తమ్ అన్నారు.

## నేడు విజయవాడకు వెళుతున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు ఏపీలో పర్యటించనున్నారు. టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా కుమారుడి వివాహ వేడుకలో పాల్గొనేందుకు ఆయన బెజవాడకు వెళ్లనున్నా రు. ఉదయం 9.15 గంటలకు రేవంత్ రెడ్డి బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడకు బయలుదేరుతారు. ఉదయం 10.40 గంటలకు విజయవాడ సమీపంలోని కానూరులో ఉన్న ధనేకుల ఇంజనీరింగ్ కాలేజ్ ప్రాంగణానికి చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన కల్యాణ మండపంలో ఉదయం 10.50 గంటల నుంచి 11.30 గంటల వరకు జరిగే వివాహ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదిస్తారు. అనంతరం విజయవాడ నుంచి తిరుగుపయనమవుతారు. మధ్యాహ్నం 1 గంటకు హైదరాబాద్ చేరుకుంటారు. గత వారం దేవినేని ఉమా హైదరాబాద్‌లో రేవంత్ రెడ్డిని కలిసి, తన కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. పెళ్లికి తప్పకుండా హాజరు కావాలని ఆయన సీఎంను ఆహ్వానించారు. గతంలో రేవంత్ రెడ్డి టీడీపీలో ఉన్నప్పుడు దేవినేని ఉమాతో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉండేవి. పార్టీలు మారినప్పటికీ వారి మధ్య స్నేహ బంధం ఇప్పటికీ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే మిత్రుడి ఆహ్వానం మేరకు రేవంత్ రెడ్డి ఈ వివాహానికి హాజరవుతు న్నారు. మరోవైపు, ఈ వివాహ వేడుకకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా హాజరవనున్నారు. ఈ క్రమంలో ఇరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒకే వేదికపై కలుసుకునే అవకాశం ఉంది.

## భద్రత కట్టుదిట్టం చేయండి

- మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి ఆదేశించారు. వారి బస, ప్రయాణం వంటి విషయాల్లో లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి కార్యక్రమం కావడంతో భద్రతాపరమైన అంశాలపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. ముఖ్యంగా విమానాశ్రయం, అతిథులు బస చేసే హోటళ్లు, వారు సందర్శించే అవకాశం ఉన్న చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నగరానికి వచ్చే అతిథులు హైదరాబాద్‌లోని పర్యాటక ప్రదేశాలను సందర్శించేలా అనువైన ఏర్పాట్లు చేయాలని కూడా ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోటీల ప్రారంభానికి సమయం దగ్గరపడుతున్నందున, నగర సుందరీకరణకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ ప్రతిష్ఠను ఇనుమడింపజేసేలా ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

## సింహాద్రి అప్పన్న చందనోత్సవంలో అపశ్రుతి.. గోడకూలి ఏడుగురు భక్తులు మృతి

- మొదటి పేజీ తరువాయి

గాయాల య్యాయి. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సింహాచలంలో భారీ వర్షం కురిసింది. దీంతో సింహగిరి బస్టాండ్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్‌పై సిమెంట్ గోడ కూలింది. వెంటనే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. హోంమంత్రి వంగలపూడి అనిత, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఏడుగురి మృతదేహాలను విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు.

**నిజరూపంలో దర్శనమిస్తున్న అప్పన్న..**

వరహా లక్ష్మీ నరసింహస్వామి భక్తులకు నిజరూపంలో దర్శనమిస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఇప్పటికే భారీ ఎత్తున సింహగిరికి పోటెత్తారు. వేకువజామున ఒంటిగంటకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం స్వామివారి దేహంపై ఉన్న చందనాన్ని వెండి బొరిగెలతో అత్యంత సున్నితంగా వేరుచేశారు. నిజరూపంలోకి వచ్చిన స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించారు. వైదిక కార్యక్రమాల అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన కుటుంబ సభ్యులకు నిజరూప దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి తొలి చందనాన్ని సమర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరఫున రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, తితిదే పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం 3 గంటల నుంచి 6 గంటల వరకు ప్రొటోకాల్, అంతరాలయ దర్శనాలను ఏర్పాటు చేశారు.

## రూ.లక్ష కోట్లు వృథా అయితే.. నీళ్లెలా వస్తున్నాయి?

- మొదటి పేజీ తరువాయి

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు హరీశ్‌రావు స్పందించారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందని ఎన్డీఎస్ఏ నివేదికలో ఎక్కడా చెప్పలేదు. అయినా అవినీతి జరిగిందని చెప్పడానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పడిన ప్రయాస, ఆపసోపాలు చూస్తే జాలి కలిగింది. ఏడో బ్లాక్ తప్ప.. మిగతా అంతా బాగుందని, దాన్ని తిరిగి కట్టడం ద్వారా మేడిగడ్డను ఉపయోగంలోకి తీసుకురావచ్చని ఎన్డీఎస్ఏ చెప్పింది. మాపై కక్షతో రాజకీయాల కోసం రైతులకు అన్యాయం చేయొద్దు. తొందరగా మేడిగడ్డకు మరమ్మతులు చేయండి. డీపీఆర్‌ను 4 నెలల్లోనే తయారు చేశారని మంత్రి విమర్శిస్తున్నారు. అసలు కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకానికి డీపీఆర్ ఉందా? అవేవీ లేకుండానే టెండర్లు పిలిచి, ప్రాజెక్టు కడుతున్నారు. సమాచార హక్కు చట్టం కింద వచ్చిన సమాధానం ప్రకారం.. కొడంగల్ ప్రాజెక్టుకు ఇప్పటికీ డీపీఆర్ లేదు. మీకో నీతి? మాకో నీతా? 2007లో ప్రాణహితకు టెండర్లు పిలిచి, పనులు ప్రారంభించి, రూ.వేల కోట్లు అడ్వాన్స్‌గా ఇచ్చారు. దానికి 2010లో డీపీఆర్ అందజేశారు. మాపై విమర్శలు చేసే ముందు.. మీరేం చేశారో, ఏం చేస్తున్నారో తిరిగి చూసుకోండి" అని హరీశ్‌రావు విమర్శించారు.

**అవసరాలను బట్టి లొకేషన్ మారుతుంది**

"అన్నారం, సుందిళ్ల లొకేషన్ మారాయి. నిజమే. జియలాజికల్ సర్వే ప్రకారమే వాటిని మార్చాం. మీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కట్టిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రదేశం ఏలేశ్వరం నుంచి నందికొండకు మారలేదా? ఎస్సారెస్పీ ప్రాజెక్టు కుస్తాపురం నుంచి పోచంపాడుకు మారలేదా? పరిస్థితులు, ముంపు, అవసరాలను బట్టి లొకేషన్లు మారుతాయి. అది కూడా హైలెవెల్ కమిటీ నిర్ణయం మేరకు డిపార్ట్‌మెంట్ నిర్ణయం తీసుకుంది. అన్ని రకాల పరీక్షలు నిర్వహించాకే, డిజైన్ల ఆధారంగానే ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. ఐదుగురు సభ్యుల కమిటీ మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మించడం నాట్ ఫీజిబుల్ అని చెప్పలేదు. మేడిగడ్డ నుంచి మిడ్ మానేర్ డైరెక్ట్ లిఫ్ట్ సాధ్యం కాదని చెప్పింది. అందుకే అన్నారం, సుందిళ్ల ద్వారా ఎల్లంపల్లికి నీళ్లు తెచ్చాం. ఎన్డీఎస్ఏ నివేదిక ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాలు, అసత్యాలు ప్రచారం చేశారు. పోలవరం కడుతున్నది ఎన్డీఎస్ఏనే. మరి అక్కడ డయాఫ్రం వాల్, గైడ్ వాల్ కుప్పకూలితే.. ఇదే ఎన్డీఎస్ఏ ఎందుకు సందర్శించలేదు? ఎందుకు నివేదిక ఇవ్వలేదు? కాంగ్రెస్, భాజపాలు కుమ్మక్కై ఎన్డీఎస్ఏను సీబీఐ, ఈడీల మాదిరిగా వాడుతున్నారు" అని హరీశ్‌రావు మండిపడ్డారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు తీపి కబురు చెప్పిన ఏపీ ప్రభుత్వం

- మొదటి పేజీ తరువాయి

కీలక ఉత్తర్వులు జారీ చేసింది.

రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, జిల్లా కార్యాలయాల్లో పనిచేస్తున్న అనేక మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల పదవీకాలం ఈ ఏడాది మార్చి 31వ తేదీతో ముగిసింది. ఈ నేపథ్యంలో, వారి సర్వీసులను 2026 మార్చి 30వ తేదీ వరకు కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ అధికారికంగా ఉత్తర్వులు విడుదల చేశారు. అయితే, ఈ సేవల పొడిగింపునకు ప్రభుత్వం ఒక ముఖ్యమైన నిబంధనను చేర్చింది. గతంలో ఆర్థిక శాఖ ముందస్తు అనుమతితో నియమితులైన కాంట్రాక్ట్ ఉద్యోగులకు మాత్రమే ఈ పొడిగింపు ప్రయోజనం వర్తిస్తుందని ఉత్తర్వులలో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ నిబంధన పరిధిలోకి రాని వారికి ఈ పొడిగింపు వర్తించదు. అంతేకాకుండా, భవిష్యత్తులో కొత్తగా కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగులను నియమించుకోవాలంటే, తప్పనిసరిగా ముందుగా ఆర్థిక శాఖ అనుమతి తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆర్థిక శాఖ ఆమోదం లేకుండా కొత్త కాంట్రాక్ట్ నియామకాలు చేపట్టరాదని తెలిపింది.

## శ్రీశ్రీశ్రీ ఎర్నిమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ



సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఏప్రిల్ 29 : శ్రీశ్రీశ్రీ ఎర్నిమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ జ్ఞానాపురంలో అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిరవించారు. అనంతరం వచ్చే నెలలో అమ్మ వారి జాతర మహోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించారు .కార్యక్రమంలో స్థానిక నేతలు, కార్యకర్తలు, ఆలయ ఈవో, సిబ్బంది పాల్గొన్నారు.ద

## ప్రముఖ పాత్రికేయులు సంఘ సేవకులు ఎం అచ్చి రాజు వర్ధంతి



సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఏప్రిల్ 29 : శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ సంఘ సేవకులు ప్రజా సేవకులు ఎం అచ్చి రాజు వర్ధంతి కార్యక్రమం సందర్భంగా అన్నదాన వస్త్ర దానం నిర్మించిన వివేకానంద సంస్థ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వివేకానంద సంస్థ గౌర అధ్యక్షులు డాక్టర్ సి ఎం జహీర్ అహ్మద్ యువజన నాయకులు ద్రోణం రాజు శ్రీవాస్త్వ పాల్గొని ముందుగా అచ్చు రాజు చిత్రపటానికి నివాళులర్పించి వారు చేతుల మీద అన్నదానం వస్త్ర దానం నిర్మించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అచ్చు రాజు పాత్రికేయులుగా ఎన్నో సేవలు అందించారని అంతేకాకుండా వివేకానంద సంస్థకి ఎన్నో సేవలు అందించారు మానవత్వాది మంచి కి మరో రూపం మన అచ్చు రాజు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ అప్పారావు ఈశ్వరరావు డి సత్తిబాబు పి అప్పలకొండ సిహెచ్ పైడ్రాజు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ లో ఉచిత బాక్సింగ్ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



సీకే న్యూస్ ఏప్రిల్ 29 మంగళవారం అనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:స్థానిక ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్స్ లో మే 1తారీకు నుండి 31 వరకు వేసవి ఉచిత బాక్సింగ్ శిక్షణ నిర్వహించనున్నట్లు మరిపెల్లి ప్రవీణ్ తెలిపారు. డీఎస్ఏ డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీస్ వరంగల్ ఆధ్వర్యంలో డి వై ఎస్ ఓ అశోక్ కుమార్ ,బాక్సింగ్ జనరల్ సెక్రెటరీ పెద్దమ్మ నరసింహులు ఆదేశాల మేరకు ఈ శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రతిరోజు ఉదయం 5:30 నుండి 7:30 వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన 5 నుండి 14 సంవత్సరముల వయసు ఉన్న విద్యార్థిని విద్యార్థులు ఆదార్ జిరాక్స్ ఫోటోతో తమ పేరును నమోదు చేసుకోవాలని అన్నారు. మరింత సమాచారానికి ఫోన్ నెంబర్ 9533889242 నంబర్ని సంప్రదించగలరని అన్నారు.

# కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ లో ఉద్యోగుల రాకపోకల పై ఆంక్షలు ఎత్తివేయాలి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 29,సింగరేణి కార్మికుల గుండెకాయ ఉద్యోగులకు దేవాలయం లాంటి హెడ్ ఆఫీస్ లో కార్మికుల రాకపోకలపై ఆంక్షలు ఎత్తివేయాలని కోరుతూ మణుగూరు కు చెందిన సామాజిక సేవకులు కర్నే బాబురావు మంగళవారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ మరియు ఇన్చార్జి డైరెక్టర్ పా కొప్పుల వెంకటేశ్వర్లు కి ఆయన కార్యాలయం లో వినతిపత్రం అందజేసినట్లు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులకు దేవాలయాలు ముస్లింలకు మసీదులు క్రైస్తవులకు చర్చిలు, సిక్కుల కు స్వర్ణ దేవాలయం ఎంతనో సింగరేణి ఉద్యోగుల కు వారి హృదయాలలో కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ కు అంతటి గొప్ప స్థానం అంతటి భక్తి భావం ఉన్నదనీ. తమ కష్టాలు చెప్పుకోవడం కోసం ఆలయానికి మందిరాలకు భక్తులు ఎలా వెళతారో తమ సమస్యలు చెప్పుకోవడం కోసం కూడా హెడ్ ఆఫీస్ కి ఉద్యోగులు అలా వస్తారు. కానీ కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో ఉద్యోగుల రాకపోకలపై సెక్యూరిటీ విభాగం అమలు చేస్తున్న ఆంక్షలు కార్మికుల ఉద్యోగుల ఆగ్రహానికి, ఆవేదనకు కారణభూతం అవుతున్నాయన్నారు. మాజీ కార్మికులను కార్మిక నాయకులను అయితే మరి చిన్న చూపు చూస్తున్న పరిస్థితి వారు ఏదైనా వినతి పత్రం అందజేయాలని హెడ్ ఆఫీస్ కు వస్తే వారి పట్ల సెక్యూరిటీ విభాగం వారు అనుచితంగా ప్రవర్తించడమే కాక ఆంక్షల పేరుపై వారితోపాటు ఒక కెమెరా సెల్ తో సెక్యూరిటీ గార్డును వెంట పంపడం చివరికి బాత్రూంకి వెళ్దాం అన్నా తప్పని ఇబ్బంది పురాణాలలో హరిశ్చంద్రుని వెనుక నక్షత్రకుడి పాత్రను గుర్త చేస్తున్నారనీ ఆయన ఆవేదన చేశారు.దళితులకు ఆలయాలలో ప్రవేశం ఉండదని కొన్ని రాష్ట్రాలలో కొన్ని సందర్భాలలో వార్తలు వింటూ ఉంటాం కచ్చితంగా అలాంటి సంఘటనలే హెడ్ ఆఫీస్ లో కార్మిక నాయకులకు సింగరేణి ఉద్యోగులకు ఎదురవుతోందనీ ఆయన వాపోయారు. కాంట్రాక్టర్లు కావచ్చు పైరవి కారులు కావచ్చు కార్లలో వస్తే వారికి ఎలాంటి ఆంక్షలు ఉండవని పైగా వారికి సలాం కొట్టి మరీ లోనికి సాగనంపుతారు కాలినడకన లేదా ద్విచక్ర వాహనంపై వస్తే వారి పట్ల చిన్నచూపు కొంతమంది సెక్యూరిటీ అధికారులు గార్డులు కూడా అతిగా ప్రవర్తిస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయని ఇలాంటి సంఘటనలు కార్మికుల్లో సంస్థ పట్ల వ్యతిరేకతను మూటగట్టుకుంటుందన్నారు ఇది సంస్థకు శ్రేయస్కరం కూడా కాదు ప్రత్యేక తెలంగాణ రాకముందు ఈ పరిస్థితి లేదనీ బలరాం ఎండి అయిన తర్వాత పరిస్థితిలో మార్పు వస్తుందని ఉద్యోగులందరు భావించారనీ, హైదరాబాద్ ప్రజాభవన్ లో మార్పులాగా సింగరేణి భవన్, హెడ్ ఆఫీస్ లో కూడా కొంత మార్పు కనిపించిన మాట వాస్తవం ఎందుకో కానీ అంతే వేగంగా మరలా నిబంధనలు ఆంక్షలు మరింత కఠిన తరం చేస్తున్నారన్నారు చివరికి హైదరాబాద్ కార్పొరేట్ కార్యాలయంలో కూడా అచ్చు ఇలాంటి పరిస్థితి ఉద్యోగులకు ఎదురవుతున్నదనీ, దయచేసి సింగరేణి ఉత్పత్తి ఉత్పాదకతలలో శ్రమజీవులు చీకటి సూర్యులు సింగరేణి ఉద్యోగుల ఆత్మ తల్లి లాంటి సింగరేణి కంపెనీ ఉద్యోగులు సంస్థ కోసం అహర్నిశలు కష్టించి పనిచేస్తున్న ఉద్యోగులు తమ కష్టాలు చెప్పుకునేందుకు హెడ్ ఆఫీస్ రాకపోకలపై ఆంక్షలు సడలించాలని వారికి తగు గౌరవం ఇవ్వాలని అతిగా ప్రవర్తిస్తున్న సెక్యూరిటీ విభాగం అధికారులపై కావచ్చు గార్డులపై కావచ్చు మర్యాద నడుచుకోవాలని వారికి తగు ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నాం నిబంధనలు ఉండకూడదని కాదు అతి మాత్రం అతినే అది ఆయన తమ ఆవేదన వెలిబుచ్చినట్లు తెలిపారు అదేవిధంగా జి.ఎం పర్సనల ఐ ఆర్ అండ్ పిఎం కవితా నాయుడు మేడం కూడా కార్మిక సంఘాల నాయకులు వినతి పత్రాలు అందజేస్తే ఫోటో దిగేటందుకు నిరాకరిస్తున్నారనీ. అంతేకాదు సీనియర్ నాయకులు ఎవరన్నా మేడంని కలుద్దామని వస్తే మర్యాద కోసం అన్నా కనీసం కూర్చోమని కూడా అనరు ఈ అంశం పట్ల కూడా కార్మిక సంఘాలలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోందన్నారు. ఆమె సింగరేణి అధికార ప్రతినిధి అని అన్యధా భావించక వారు కూడా ఈ అంశాన్ని కూడా గమనించాలనీ సమస్య పరిష్కారం అయినా కాకున్నా పెద్దపెద్ద నాయకులే వినతి పత్రాలు తీసుకుని ఫోటో దిగుతారు చివరికి ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి సింగరేణి మంత్రి బట్టి విక్రమార్క , రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి మరియు ఎండి బలరాం కూడా ఎదుటివారు చెప్పేది విని వారు ఎంత చిన్నవారైనా నవ్వుతూ ఫోటో దిగుతారు కొత్తగా పదవి బాధ్యత చేపట్టిన డైరెక్టర్ గా మీతో ఫోటో దిగిన వారు ఎంతగానో సంతోషపడతారు చాలాచోట్ల వారి గురించి వారి మంచితనం గురించి వినటమే కాదు ప్రత్యక్షంగా చూశాం మేడంతో పాటు ఇతర అధికారులు కూడా వినతి పత్రాలు అందజేసే సమయంలో అందుకోవటంతో పాటు ఫోటో కూడా దిగే విధంగా తగు ఆదేశాలు జారీ చేయాలని వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాను ఫోటో దిగితే పోయేదేమీ లేదు ఎదుటి వారికి ఎంతో సంతృప్తిస్తుందనీ సంస్థ శ్రేయోభిలాషిగా నా విజ్ఞప్తి పరిశీలిస్తారని కూడా ఆకాంక్షిస్తున్నాననీ ఆ లేఖలో బాబు అభిప్రాయపడ్డారు. పరిస్థితిలో మార్పు రాకపోతే హైదరాబాద్ ఎండి ని కూడా కలిసి హెడ్ ఆఫీస్ ఆంక్షలు పై వారి దృష్టికి తీసుకువెళతానని కర్నే బాబురావు తెలిపారు.

## పేహాల్గాం మృతులకు నివాళులర్పించిన ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాలు.





### చరిత్రలో చీకటి రోజు ఆవేదన వ్యక్తం చేసిన నాయకులు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 29,పేహల్గాం ఉగ్ర దాడి పాశవీక, అనాగరికమైన చర్య అని చరిత్రలో చీకటి రోజు అని ఇలాంటి దుశ్చర్యల ను ప్రతి ఒక్కరూ ఖండించాలని మణుగూరు ఏరియా అఖిల పక్ష కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఏరియా ఓసీ–2లో జరిగిన పెహల్గాం మృతుల సంతాప సభ నిర్వహించారు. మృతుల సంతాప సూచకంగా నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. పేహల్గాం అమరులకు జోహార్లు అంటూ సామూహికంగా నినదించారు అనంతరం జరిగిన సంతాప సభలో నాయకులు మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ లోని పేహల్గాం లో టెర్రరిస్టులు అత్యంత క్రూరంగా దాడి చేసి ఇరవయి ఆరుగురు భారత పౌరులను చంపేయడం అత్యంత కిరాతకమైన చర్య అని ఇలాంటి దుశ్చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సాధారణ పర్యాటకులే లక్ష్యంగా ఆర్మీ యూనిఫాంలో వచ్చి దొరికిన వాళ్లను దొరికినట్లు పిట్టలను కాల్చినట్టు కాల్చి రక్తశక్తం చేసి మరణహోమం చేసిన మత ఉన్మాదుల చర్యలను పిరికిపంద చర్యగా వారు అభివర్ణించారు. భూలోక స్వర్గం కాశ్మీరును నరకప్రాయంగా మార్చిన సంఘటన పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతి ప్రకటించారు. ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారిలో తెలుగు రాష్ట్ర యువకులు కూడా ఉన్నారనీ మృతులకు సంతాపం తెలియజేయడంతో పాటు వారి కుటుంబాల కు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. టెర్రరిస్టుల దాడిని కులమతాలకు అతీతంగా యావత్ భారత్ ముక్తకంఠంతో ఖండిస్తోందన్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని వారు కోరారు ఐ ఎఫ్ టియు నాయకులు యస్ డి నా సర్ పాషా అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు వై రాంగోపాల్, శనిగరపు కుమారస్వామి, ఏరియా ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు వత్సవాయి కృష్ణంరాజు, మల్లికార్జున్, సిఐటియు నాయకులు మంద నరసింహారావు, వల్లూరి వెంకటరత్నం, సత్ర పల్లి సాంబశివరావు, కోడిసెల రాములు వివిధ కార్మిక సంఘాల నాయకులు నాయకులు లక్ష్మణరావు, ఇందూరి శంకర్, జానీ, వి సుదర్శన్ రావు, రామారావు, అంజయ్య ఎం శ్రీనివాస్, ప్రవీణ్, మాజీ సైనికులు పెరుమాళ్, రాధాకృష్ణ అధికారులు సూపర్వైజర్లు సింగరేణి కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీ టీచర్ల ముందస్తు అరెస్ట్



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, (వెంకటేష్)

ఏప్రిల్ 29,సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీ టీచర్లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు పట్టణంలో మంగళవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. మంత్రి సీతక్క క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తారన్న సమాచారంతో అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ముందస్తు అరెస్ట్‌ను సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి తీవ్రంగా ఖండించారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యదర్శి కళ్లేపల్లి మరియా, ప్రాజెక్ట్ నాయకురాళ్లు సరస్వతి, కె.అరుణ ఉన్నారు.

# భద్రాచలం సమస్యలను పరిష్కరించాలి.....!

- సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి
- సిపిఐ ఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 29,సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణ వ్యాప్తంగా నివాస ప్రాంతాలలో సిపిఐ ఎం పార్టీ శ్రేణులు నిర్వహించిన స్థానిక సమస్యల సర్వే లో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి మంగళవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ వద్ద నిర్మిస్తున్న కరకట్ట పనులు నత్తనడకన సాగుతుండడంతో రానున్న వర్షాకాలం వరద వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో కరకట్ట పునర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. పట్టణ వ్యాప్తంగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ కారణంగా నివాస ప్రాంతాలలో మురుగునీరు చేరి దోమలు శరవిహారం చేస్తున్నాయని వెంటనే డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని కోరారు. భద్రాచలం కేంద్రంగానే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించినప్పటికీ నేటికి భద్రాచలంలో ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలు అధికారులు బయటికి చెప్పడం లేదని ఇందిరమ్మ లబ్ధిదారుల లిస్టుల పేర్లతో గందరగోళాలను సృష్టిస్తున్నారని కలెక్టర్ జోక్యం చేసుకొని అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా కృషి చేయాలని కోరారు. సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానానికి అతి సమీపంలో చెత్త ఏయటంతో పాటు సాయంత్రం పూట దాన్ని తగలబెట్టడంతో రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే యాత్రికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఒకటి రెండు మూడు వార్డు ప్రజలు ఆ చెత్తతో వచ్చే దుర్గంధం తో రోగాల పాలవుతున్నారని వెంటనే డంపింగ్ యార్డ్ ను అక్కడి నుండి తరలించాలని కోరారు. సిపిఐ ఎం బృందం ఇచ్చిన వినతి పత్రం పై స్పందించిన జిల్లా కలెక్టర్ వీలైనంత త్వరగా భద్రాచలం సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారేల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# జి ప్లస్ త్రీ కి అండగా మండల అధికారులు.





- జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న అధికారులు.
- అన్నపరెడ్డిపల్లి లో అక్రమ నిర్మాణాల జోరు.
- గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ నిర్మాణాలు.
- జి ప్లస్ త్రీ నిర్మాణానికి సహకరించిన ఎంపీ ఓ సెక్రెటరీలపై చర్యలు తీసుకోవాలి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం అన్నపరెడ్డి పల్లి మండలంలో జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాల జోరు మండల పంచాయతీ అధికారుల అండదండలతో ఊపందుకుంది. గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ జి ప్లస్ త్రీ నిర్మాణాలు. అక్రమ నిర్మాణాలని ఆపాల్సిన అధికారులు వారికి అండగా నిలబడుతూ జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తయ్యే వరకు సహకరిస్తున్నారు. గత నెల రోజులుగా నిర్మాణానికి సంబంధించి వివరాలు అన్నపురెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి అన్నప్పరెడ్డిపల్లి మండల ఎంపీఓని అడిగినప్పటికీ కాలయాపన చేస్తున్నారు తప్ప నేటి వరకు ఇవ్వకపోవడం చూస్తుంటే జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలకు వారి అండ ఏ విధంగా ఉందో స్పష్టంగా కనిపిస్తుంది. నేడు రేపు అంటూ నెల రోజులుగా కాలయాపన చేస్తూ అక్రమ నిర్మాణం పూర్తయ్యే విధంగా వారికి సహకరిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇంత పెద్ద అక్రమ నిర్మాణం జరుగుతున్న ఎంపీ ఓ కు కానీ పంచాయతీ కార్యదర్శి కానీ కనిపించ లేదంటారా లేదా ఇంకా ఏమైనా జరిగింటుందా అని చర్చించుకుంటున్న ప్రజలు. జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణానికి సహకరించుతున్న ఎంపీ ఓ పంచాయతీ కార్యదర్శిల పై చర్యలు తీసుకోవాలి కోరుతున్న ప్రజలు. అనుమాతులు లేకుండా నిర్మాణం మొదలుపెట్టిన మొదలుకొని జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తికా వచ్చే వరకు అనగా కొన్ని నెలలుగా నిర్మాణం జరుగుతున్న అడ్డుకోకుండా ఏం చేస్తున్నట్టు తెలియాల్సిన ప్రశ్న. ఈ మధ్యనే అక్రమ నిర్మాణాలు భద్రాచలంలో కూలి అమాయకులు బలైన సంఘటన కళ్ళముందే కదలాడుతుంది. నేడు అన్నపరెడ్డిపల్లి లో పునరావృత్తం అయితే పరిస్థితి ఏంటి. దానికి ఎవరు బాధ్యత వహిస్తారు. మండల పంచాయతీ అధికారులు చేయవలసిన పనులు చేయకుండా జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తూ వారి నిర్మాణ పనులన్నీ పూర్తయ్యే విధంగా సహకరిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహమే లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జి ప్లస్ త్రీ నిర్మాణాలను నిలుపుదల చేయవలసిందిగా కోరుతున్న ప్రజలు.


## మినీ రిజర్వాయర్ నిర్మాణానికి కృషి చేస్తా.

- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 29,**బూర్గంపాడు మండల పరిధిలో ఉన్న సీతారామ ప్రాజెక్టు సమీపంలో మినీ రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణానికి పలువురు రైతులు తనను కలిసి కోరినట్లుగా ఈ క్రమంలో అక్కడ మినీ రిజర్వాయర్ నిర్మాణం కోసం అధికారుల కు సూచనలు చేసినట్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి వివరించినట్లు ఆయన దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులందరికి కూడా సాగు నీరు, త్రాగునీరు ఇబ్బందులు ఈ మినీ రిజర్వాయర్ నిర్మాణం జరిగితే తోలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తన వంతు కృషి తప్పనిసరిగా చేస్తామని హామీ ఇచ్చారు.

## "కొత్తగూడెం ఏరియాలో స్ట్రక్చర్ కమిటీ సమావేశం".



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 29,**కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘం సభ్యులతో స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు వేరు వేరు ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘం యొక్క స్ట్రక్చర్ కమిటీ సభ్యులు అందజేసిన డిమాండ్లను జిఎం కమిటీ సమావేశంలో హాజరైనటువంటి సంబంధిత అధికారులతో చర్చించి వారి డిమాండ్ల యొక్క అమలుకు సాధ్య సాధ్యలను పరిశీలించి ఏరియా పరిధిలో పరిష్కరించదగిన డిమాండ్లను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తో ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ కమిటీ నందు కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య, సత్తుపల్లి ఏరియా ప్రతినిధి సముద్రాల సుధాకర్ పాల్గొన్నారు ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి స్ట్రక్చర్ కమిటీ నందు వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి. నాగరాజు, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ కే సమ్మయ్య పాల్గొన్నారు. యాజమాన్య ప్రతినిధులుగా ఎస్ఓటు జిఎం జివి.కోటిరెడ్డి, , ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏజెంట్ పద్మావతి ఖని బి.రవీందర్, డీజీఎం(పర్సనల్) బి. శివకేశవరావు, జీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. రమేష్, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి.నరసింహారావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహన్, డిజిఎం (ఈ, ఎం) ఏరియా వర్క్ షాప్ టి శ్రీకాంత్, ఏరియా స్టోర్స్ ఇంచార్జ్ లక్షణమూర్తి, ఐటి మేనేజర్ కే. శేష శ్రీ, ఇంచార్జ్ ఆర్.సి. హెచ్.పి ఎస్.కే.కరీముల్లా, సీనియర్ పిఓలు మజ్జి మురళి పాల్గొన్నారు.

## శివారు కాలనీలలో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలి.....!

- సిఐ నాగరాజుకి స్వాగతం పలికిన సిపిఐఎం బృందం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 29,**భద్రాచలం పట్టణ లోని శివారు కాలనీలలో రాత్రి సమయాలలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ నిఘా పెంచాలని సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కోరారు. మంగళవారం భద్రాచలం పట్టణ సిఐగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజు ను సిపిఐఎం భద్రాచలం పట్టణ బృందం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛము అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాల కాలంగా పట్టణ వ్యాప్తంగా శివారి కాలనీలలో రాత్రి సమయాలలో దొంగతనాలు పెరిగిపోతున్నాయని అన్నారు. అంతేకాకుండా యువకులు మత్తు పానీయాలకు అలవాటు పడి అసాంఘిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. శివారు కాలనీలలో పోలీస్ పెట్రోలింగ్ పెంచడంతోపాటు నిఘాను కూడా పెంచాలని సూచించారు. ప్రత్యేకించి మహిళలు యువతులకు రక్షణ పెంచేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## మే 2న జరగబోయే గ్రామీణ వైద్యుల సహాయక సంఘం మహాసభను జయప్రదం చేయండి.

- గ్రామీణ వైద్యుల సహాయక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బివిఆర్.
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకట్రావు..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 29,**భద్రాచల పట్టణంలో గ్రామీణ వైద్యుల సహాయక సంఘం సమావేశం ఆ సంఘం భద్రాచలం మండల అధ్యక్షులు కాట సత్యం అధ్యక్షతన నిర్వహించారు..

మంగళవారం భద్రాచలం పట్టణంలో జరిగిన గ్రామీణ వైద్యుల సహాయక సంఘం సమావేశమున కు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ( బి వి ఆర్) వెంకటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకట్రావు తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. అనంతరం, ఆ సంఘం వ్యవస్థాపకులు బి.వి.ఆర్ మాట్లాడుతూ,

సమాజ ఆరోగ్య స్థాపన కోసం గ్రామీణ వైద్యులు చేస్తున్న సేవలు అమోఘమని గ్రామీణ వైద్యుల సహాయక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బివి రావు కొనియాడారు..

వచ్చే నెల మే 2న గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి ఏరియా ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ యందు నిర్వహించనున్న గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఎనిమిదవ వార్షికోత్సవ మహాసభ కు ప్రతి మండలం నుండి గ్రామీణ వైద్యులు తరలి రావాలని, సభను జయప్రదం చేయాలని, భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులకు అయన పిలుపునిచ్చారు.. పాల్వంచ కేంద్రంగా జరగనున్న మహాసభలో రానున్న రోజుల్లో ఆర్ఎంపీ, పి ఎం పి వ్యవస్థ ఎలా ఉండబోతుంది...ఎలా ఉండాలి... గ్రామీణ వైద్యుల వృత్తి భద్రత కోసం ఏమి చేయాలి.. ఏం చేస్తే ప్రభుత్వాలు ఆర్ఎంపీ వ్యవస్థకు గుర్తింపు కల్పిస్తాయి, ఆర్ఎంపీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే మనం ఏం చేయాలి..అనే ప లు తీర్మానాలతో ఈ మహాసభ కొనసాగుతుంది. ఇట్టి మహాసభకు ఆ సంఘం రాష్ట్ర నాయకులు, పెద్దలు, ప్రముఖులు, ప్రసంగిస్తారని తెలిపారు.. గత 35 సంవత్సరాలుగా గ్రామీణ వైద్యుల కు ప్రభుత్వాలు గుర్తింపు ఇవ్వాలని గ్రామీణ వైద్యుల సహాయక సంఘ%శీ% ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నామని తెలిపారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఆర్ఎంపీల, పీఎంపీల ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా , ప్రభుత్వ ఎం ఎస్ జివో నెంబర్ ,428 ద్వారా ఆర్ఎంపి పి ఎంపీలకు పారామెడికల్ బోర్డు ద్వారా ట్రైనింగులు ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు.. తర్వాత ప్రభుత్వాలు మమల్ని పట్టించుకోలేదని అరబిపి ఎంపీలకు ప్రభుత్వాలు గుర్తింపు ఇచ్చే అంతవరకు మా పోరాటం ఆగదని అన్నారు.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటు లో ఉండి రాత్రి పగలనకా వైద్య సేవలు అందిస్తు సమాజ ఆరోగ్య స్థాపన కోసం కృషి చేస్తున్న గ్రామీణ వైద్యులకు ప్రభుత్వాలు గుర్తింపు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు..యే ప్రభుత్వము అధికారంలో ఉన్న ఆ ప్రభుత్వల దృష్టికి గ్రామీణ వైద్యుల ఎదుర్కొంటున్న సమస్యలు తీసుకువెళ్తున్నామని, గత 35 సంవత్సరాలుగా ఆర్ ఎం పి, పి ఎంపీ లను ప్రభుత్వాలు గుర్తించాలని గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఆధ్వర్యంలో ఇప్పటి వరకు ప్రభుత్వాలు గుర్తింపు కల్పించాలని కోరుతున్నామన్నారు.. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇవ్వాలని, నిలసిపోయిన పారా మెడికల్ ట్రైనింగ్ కేంద్రాలు తిరిగి ప్రారంభించాలని, పా రా మెడికల్ బోర్డు ద్వారా ట్రైనింగ్ పూర్తి చేసిన ఆర్ఎంపి,,పీ ఎంపీలకు వెంటనే సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.. ఎన్,ఎం సి,టీఎంసీ అధికారులు ఆర్ ఎం పీ, పి ఎంపీల పై దాడులు నిర్వహించకుండ ప్రభుత్వం సహకరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.. ఈ నేపథ్యంలో గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఎనిమిదవ వార్షికోత్సవ మహాసభకు సంబంధించిన బ్రోచర్లను వస్తున్నా అవస్థాపకులు బివిఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఆ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు, సత్యం కాట, ప్రధాన కార్యదర్శి ఆర్, వెంకటేశ్వర్లు (వెంకట్ ) రమేష్, కే రమేష్, మేరీ, మోహన్ రావు, ఏ, మధు,మధుమోహన్, కే, మోహన్, సతీష్, తదితరులు పాల్గొన్నారు..

## బాపనకుంట గ్రామంలో సింగరేణి ఉచిత వైద్య శిబిరం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 29,**
మంగళవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని బాపనకుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సింగరేణి వైద్య విభాగం మరియు సింగరేణి సేవా సమితి సంయుక్త నిర్వహణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించాలి.

సింగరేణి యాజమాన్యం తమ వంతు సామాజిక భాద్యతగా బొగ్గు గనుల ప్రాజెక్ట్ ప్రభావిత మరియు పరిసర గ్రామాల ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో రాజుపేట గ్రామం వద్ద గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు వైద్య శిబిరం నిర్వహింకడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో స్త్రీ, పురుషులు మరియు వృద్ధులు కలిపి మొత్తం 105 మందిని సింగరేణి ఏరియా ఆసుపత్రి వైద్యులు ఇన్నయ గ్రామస్తులను పరీక్షించి ఈ వైద్య శిబిరంలో సాధారణ వ్యాధులకు ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులు పరీక్షించి వారికి కూడా వ్యాధి నియంత్రణ మందులు ఇవ్వడంతో పాటు వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత ఆవశ్యక్త పై గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగిందిని అధికార ప్రతినిధి, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మేనేజర్ మణుగూరు ఓసి బైరెడ్డి వెంకటేశ్వర్లు , సేఫ్టీ అధికారి ఆర్. భాస్కర్ రావు, స్టాఫ్ నర్స్ అనంత లక్ష్మి , ఆసుపత్రి సిబ్బంది నాగ సాయి, బాపనకుంట గ్రామ పెద్దలు బిక్కసాని రవి, చీమల అంజి బాబు, ఈసల వెంకటేశ్వర్లు, చింతల దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

## మేడే ను ఉత్సవంగా నిర్వహించాలి.....!

- సిఐటియు కన్వీనర్ బండారు శరత్ బాబు.
- కార్మిక అడ్డాల వద్ద మేడే కరపత్రాలను పంపిణీ చేసిన సిఐటియు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 29,**భద్రాచలం కార్మికుల పండుగైన మేడే ను ఒక ఉత్సవంలా అన్ని కార్మిక వాడల్లో ఘనంగా నిర్వహించాలని ఈ వేడుకలలో ప్రతి కార్మికుడు పాల్గొనాలని సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం మే డే ఉత్సవాలను విజయవంతం చేయాలని కాంక్షిస్తూ మేడే కరపత్రాలను పట్టణంలోని కార్మిక కూడలి లా వద్ద పంపిణీ చేశారు ఈ సందర్భంగా బండారు శరత్ బాబు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టాక కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కోడ్ల పేరుతో కార్మిక హక్కులను కాల రాస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత పాలకులు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు మేడేను ఒక వేదికగా ఉపయోగించుకోవాలని కోరారు. వేలాదిమంది కార్మికులు తమ ప్రాణాలను బలిదానం చేసి సాధించుకున్న హక్కులకు సూచికగా ప్రపంచ కార్మికుల ఐక్యతను తెలియజేస్తూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నియమిస్తూ మేడే ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని కార్మిక అడ్డాల వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించి అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి కార్మిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని ఈ ప్రదర్శనలో అన్ని రంగాల కార్మికులు ఎర్ర చొక్కాలు ధరించి ప్రదర్శనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కోర్ కమిటీ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ కొలగాని రమేష్ అప్పారి రాము అజయ్ కుమార్ గుమ్మడి నాగరాజు జాకీర్ గజ్జల సూర్యరాజు తదితరులు పాల్గొని కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు

## ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి.

ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్ మీరా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), ఏప్రిల్ 29,** మే 15 నుండి 18 వరకు తిరుపతి , ఆంధ్రప్రదేశ్ లో జరిగే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కేంద్రం కొత్తగూడెం శేషగిరి భవన్ లో గోడపత్రికను ఆవిష్కరించరు అనంతరం ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ను అమలు చేయాలని ,ప్రభుత్వ పబ్లిక్ సెక్టార్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలని, దేశవ్యాప్తంగా ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని ,2020 నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. యువజన హక్కుల కోసం యువత మార్పు కోసం యువత పని చేయాలని మే 15 చలో తిరుపతి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖయ్యూం, ఏఐవైఎఫ్ నాయకులు ఎస్.కె రసూల్, చంద్రగిరి ప్రసాద్ రావు, షేక్ ఖాసీం, కోడూరు నాగేష్, భూక్య గణేష్, తమ్మిశెట్టి వంశీ, నల్లబాల విజయ్ రాజ్, ఎస్కే జమీర్ భాష, ఎస్.కె సమీర్, నాగరాజు, షేక్ మదర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు

## ఏ ఐ వై ఎఫ్ రెండోవ మహాసభలకు బయలుదేరిన వలిగొండ మండల నాయకులు.

ఏఐవైఎఫ్ జెండా ఊపి ప్రారంభించిన సిపిఐ మండలం కార్యదర్శి పోలెపాక యాదయ్య.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 29. అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా రెండవ మహాసభలు యాదగిరిగుట్టలో జరుగు మహాసభకు బయలుదేరిన ఏఐవైఎఫ్ వలిగొండ మండల సమితి జండా ఊపి ప్రారంభించిన సిపిఐ మండల కార్యదర్శి పోలెపాక యాదయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం కోసం ప్రాణార్పణ చేసిన భగత్ సింగ్ రాజ్ గురు సుకుదేవ్ చంద్రశేఖర్ ఆజాద్ అల్లూరి సీతారామరాజు లాంటి అమరవీరుల వార సత్వాన్ని పుణికి పుచ్చుకొని యువజన హక్కుల సాధనకై సామాజిక అభివృద్ధికై పాటుపడుతూ యువజన ఉద్యమాలకు వేదికగా ముందుకు సాగుతుందని వారన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసింహ చారి సుద్దాల సాయికుమార్ ఏఐవైఎఫ్ మాజీ నాయకులు కట్ల యాదగిరి మచ్చ లక్ష్మీనారాయణ నాయకులు మేడి దేవేందర్ నార్కట్పల్లి మచ్చ గిరి మామిడికాయల నరేష్ నూకల ఉదయ్ అంతటి రాము చిరబోయిన శంకర్ రచ్చ శివరాజ్ బొడ్డు గౌతం కందుకూరి సాయి తేజ బాలగోని మచ్చగిరి ప్రశాంత్ చారి తదితరులు పాల్గొన్నారు

## వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన, ఆర్ డి ఓ, ఎమ్మార్వో



ఏప్రిల్ 29 ( సీ కే న్యూస్) చేగుంట :మంగళవారం రోజు చేగుంట మండలం కర్నల్పల్లి (చిన్న శివనూరు) గ్రామంలోని పీపీసీ కేంద్రాన్ని ఆర్ డి ఓ జయ చంద్ర రెడ్డి పరిశీలించడం జరిగింది, సందర్భంగా కేంద్రం లోనీ రిజిస్టర్ లను,పంట సేకరణ విధానం, నాణ్యత పరీక్షలు మరియు చెల్లింపు ప్రక్రియ గురించి సమగ్రంగా పరిశీలించారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరుగుతున్నాయా లేదా అని పరిశీలించారు. కేంద్రంలో ఉన్న సిబ్బందితో మాట్లాడిన అనంతరం , సేకరణ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని సూచించారు. అదేవిధంగా, కేంద్రంలో రైతులకు, హమాలీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. లారీల కొరత ఉన్నందున, రైతులు ట్రాక్టర్ లతో రవాణా చేయుటకు ముందుకు వొస్తే, అద్దె చెల్లిస్తామని తెలిపారు . ఇట్టి పర్యవేక్షణలో రైతులు ,చేగుంట మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం రైతులకు చుట్టం.

● జిల్లా కాంగ్రెస్ నాయకులు రేఖల ప్రభాకర్ గౌడ్ టేకుల సోమవారం గ్రామం.



సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 29. మీడియాతో మాట్లాడుతూ.
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం రైతులకీ చుట్టమని,పేదల పాలిట గొప్ప వరమని.
ధరణి వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటికీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఆర్ఓఆర్ 2025 చట్టం భూభారతితో సులభంగా పరిష్కారం అవుతుందన్నారు.
ధరణి రిజిస్ట్రేషన్ లో పొరపాటు జరిగితే సరిదిద్దుకునే అవకాశం ఉండేది కాదని ఏదైనా అభ్యంతరాలు ఉంటే రైతులు సివిల్ కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన నూతన చట్టం మొత్తం పారదర్శకంగా ఉంటుందని గ్రామీణ ప్రాంతాల్లో సాదా బైనామతో కొనుగోలు చేసి పట్టా మార్పిడి కోసం దరఖాస్తు చేసుకున్న వారి భూముల సమస్యలు కూడా తీరనున్నాయన్నారు,భూ భారతి చట్టం రైతుల చుట్టమని,భూ వివాదల శాశ్వత పరిష్కారానికి తెచ్చిందే భూ భారతి చట్టమని ఆయన అన్నారు.ప్రతి వ్యక్తికి ఆధార్ లాగా ప్రతి భూమికి భూదార్ సంఖ్య కేటాయింపుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోందన్నారు,ఏవైనా భూ సమస్యలు ఏర్పడితే కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ ప్రవేశ పెట్టారని ఎమ్మార్వో,ఆర్డీవో,జేసీ,కలెక్టర్ కు అప్పీలు చేసుకొని సమస్య పరిష్కరించుకోవచ్చన్నారు,ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించడంతో రైతులకు అన్ని సేవలు గ్రామంలోనే అందుతాయన్నారు,ఈ నూతన చట్టం పై రైతులకు,ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం ప్రజాపాలనకు నిదర్శనమన్నారు,రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు,ప్రజలకు అన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ లకు జిల్లా రైతాంగం పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# భూ భారతి చట్టం పేదల పాలిట గొప్ప వరం.

జిల్లా కాంగ్రెస్ నాయకులు మామిడి సత్తిరెడ్డి మొగిలిపాక గ్రామం .



సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 29. మీడియాతో మాట్లాడుతూ.
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం రైతులకీ చుట్టమని,పేదల పాలిట గొప్ప వరమని.
ధరణి వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటికీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఆర్ఓఆర్ 2025 చట్టం భూభారతితో సులభంగా పరిష్కారం అవుతుందన్నారు.
ధరణి రిజిస్ట్రేషన్ లో పొరపాటు జరిగితే సరిదిద్దుకునే అవకాశం ఉండేది కాదని ఏదైనా అభ్యంతరాలు ఉంటే రైతులు సివిల్ కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన నూతన చట్టం మొత్తం పారదర్శకంగా ఉంటుందని గ్రామీణ ప్రాంతాల్లో సాదా బైనామతో కొనుగోలు చేసి పట్టా మార్పిడి కోసం దరఖాస్తు చేసుకున్న వారి భూముల సమస్యలు కూడా తీరనున్నాయన్నారు,భూ భారతి చట్టం రైతుల చుట్టమని,భూ వివాదల శాశ్వత పరిష్కారానికి తెచ్చిందే భూ భారతి చట్టమని ఆయన అన్నారు.ప్రతి వ్యక్తికి ఆధార్ లాగా ప్రతి భూమికి భూదార్ సంఖ్య కేటాయింపుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోందన్నారు,ఏవైనా భూ సమస్యలు ఏర్పడితే కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ ప్రవేశ పెట్టారని ఎమ్మార్వో,ఆర్డీవో,జేసీ,కలెక్టర్ కు అప్పీలు చేసుకొని సమస్య పరిష్కరించుకోవచ్చన్నారు,ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించడంతో రైతులకు అన్ని సేవలు గ్రామంలోనే అందుతాయన్నారు,ఈ నూతన చట్టం పై రైతులకు,ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం ప్రజాపాలనకు నిదర్శనమన్నారు,రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు,ప్రజలకు అన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ లకు జిల్లా రైతాంగం పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## జీవించే హక్కును కాలరాస్తున్న ఆపరేషన్ కగార్, ఉగ్రదాడులు




● పెర్క సునీత, పిఓడబ్ల్యూ (విముక్తి) అధ్యక్షతన జరిగిన చర్చాగోష్టిలో స్పష్టం చేసిన రాజకీయ పార్టీలు
● ప్రజాసంఘాల నేతలు.ఆపరేషన్ కగార్ ను ఎత్తివేసి, శాంతి చర్చలు జరపాలని డిమాండ్

సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :ఉగ్ర భూతం, ఆపరేషన్ కగార్ రెండు కూడ దేశ ప్రజలకు ప్రమాదం అని, అవి జీవించే హక్కును కాలరాస్తున్న అమానవీయమైన దాడులకు వ్యతిరేకంగా ఎక్కడికక్కడ సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఆసన్నమైనదని జవహర్ నగర్ లోని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన నేతలు స్పష్టం చేశారు. 2025, ఏప్రిల్-28, సోమవారం రోజు సాయంత్రం, దళిత సంక్షేమ భవన్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్, కాప్రా, మేడ్చల్ లో పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత అధ్యక్షతన “జమ్మూలో ఉగ్రదాడి మరియు మధ్య భారతదేశంలో ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న వరుస దాడులపై చర్చా కార్యక్రమం” వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగింది. మానవత్వాన్ని మంట గలిపే ఆపరేషన్ కగార్, ఉగ్రదాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ, కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ ఎం.డి. పాషామియా, టి.కాలేషా ప్రకటించారు. మతం పేరుతో ఉన్మాద ప్రేరేపిత ఉగ్రదాడులు, ఆర్ఎస్ఎస్ ఏజెండాలో బాగమైన ఒకేచట్టం, ఒకేమతం, ఒకే రాజ్యాంగ లక్ష్య సాధనకు మణిపూర్, గుజరాత్, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో విద్వేషపూరిత ఘర్షణలు, ఆపరేషన్ కగార్ పేరుతో వరుసగా జరుగుతున్న దాడులు అన్నికూడ కార్పొరేట్ సంస్థల దోపిడీకి బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రాజకీయ విధానాలే కారణం అని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ వి.ప్రవీణ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆపరేషన్ కగార్ పై స్పందిస్తున్నారని, దశాబ్ధాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ మరియు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు బడుగు, బలహీన వర్గాల ప్రయోజనాలకే పెద్దపీట వేసిందని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు. తమ పార్టీల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉగ్ర చర్యలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు, క్రొవోత్తుల ప్రదర్శనలు జరిగాయాని, ఆదివాసి ప్రజలను అపరేషన్ కగార్ పేరుతో హతమార్చడం అప్రజాస్వామికం అని, వెంటనే శాంతి చర్చల ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం కొనసాగించాలని సిపిఐ దర్శనం యాదగిరి, సిపిఎం శివన్నారాయణ, నగేష్ డిమాండ్ చేశారు. వైధిక బ్రాహ్మణీయ మనువాద కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వలనే జమ్మూలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఆదివాసులను, వారికి మద్దతుగా నిలబడిన మావోయిస్టులను కగార్ పేరతో చంపడాన్ని ఖండిస్తూ, వెంటనే శాంతి చర్చలు జరపాలని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ యాదన్న, ఐ.ఎఫ్.టి.యు. శివబాబు, డిమాండ్ చేశారు. మధ్యభారత దేశంలో 600 సైనిక క్యాంపులు, 7 లక్షల కేంద్ర మిలటరీ బలగాలు గత పదిహేను నెలలుగా ఆదివాసులను, వారి న్యాయమైన, ప్రజాస్వామికమైన 1996 పేసా చట్టం లాంటి అటవీ హక్కుల సంరక్షణకు పాటుపడుతున్న మావోయిస్టులను ఇప్పటిదాకా సుమారు 500 మందిని ఎన్ కౌంటర్ల పేరుతో హతమార్చారని, బుద్ది జీవులు, మేదావులు, ప్రజలు ఐక్యంగా జీవించే హక్కును నిలబెట్టుకోవాలని, ఆపరేషన్ కగార్ అంటే? అంతిమ యుద్ధం అని గ్రహించి, ఆదివాసి ప్రజలపై జరుపుతున్న ఈ యుద్దాన్ని ఆపడానికి శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చేలా ఒత్తిడి పెంచాలని పౌర సమాజానికి పిడిఎం చంద్రమౌళి విజ్ఞప్తి చేశారు. జమ్మూలో ఉగ్రదాడి జరిగిన, ఒక గంటన్నర తర్వాత భద్రతా దళాలు ఘటన స్థలానికి చేరుకున్నాయంటే? పర్యాటకుల పట్ల కేంద్రం ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని, మతం పేరు తెలుసుకొని కాల్పులు జరిపారని మీడియా ముందు చెప్పాలని ఒకపసిబిడ్డ తల్లిని పట్టుకుని స్థానిక బీజేపీకి చెందిన వ్యక్తి బెదిరించిన తీరు మానవత్వానికి, సభ్యసమాజానికే మాయనిమచ్చ అని, అమాయక గిరిజన ప్రజల హక్కుల ఉల్లంఘనకు బీజేపీ ప్రభుత్వం పాల్పడడాన్ని కవి, రచయిత ఎస్.కె.మీరా ఖండించారు. 28 రకాల అపారమైన అటవీ ఖనిజ సంపదలను ఆదానీ, అంబానీ లాంటి బడాబాబుల దోపిడీకి కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల బూచిని చూపించి, ఆదునిక యుద్ద పరికలతో ఆదివాసులను కాల్చి చంపుతున్నారని, ఉగ్రవాదం తన లక్ష్య సాధనకు అమాయక ప్రజలను పొట్టన పెట్టుకోవడాన్ని పీకేఎం జాన్ తీవ్రంగా మండిపడ్డారు.
డబుల్ ఇంజన్ సర్కార్ బీజేపీ అనుసరిస్తున్న రాజ్యాంగ విరుద్ధ అప్రజాస్వామిక విధానాలు కార్పొరేట్ల ప్రయోజనాలకోసం జరిగిన దాడులుగా భహుజన సత్త బండకింది సింగరయ్య గౌడ్, భహుజన రక్షణ సమితి జావేద్, విజయ్ శంకర్ అభివర్ణించారు. ఇప్పటిదాకా జరిగిన ఆదివాసి, మావోయిస్టు హత్యలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జీచే విచారణ చేపట్టాలని, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు బుద్ధి జీవులు, మేదావులు ముందుకు తెచ్చిన శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ తన సంసిద్దతను వ్యక్తం చేసిన పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం కూడ శాంతి చర్చలకు సిద్దపడాలని ఈ సందర్భంగా ఇఫ్టూ షేక్ షావలి, చైతన్య మహిళా సంఘం అల్లూరి సావిత్రి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మరియు దళిత సంక్షేమ భవన్ జేసుదాసు, వికలాంగుల సంఘం అంజినేయులు, ముస్లిం కమిటీ సైయద్, వహీద్, ఇఫ్టూ బడిగే వెంకటేష్ తదితరులు ఈ చర్చా గోష్టిలో పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం రైతులకు చుట్టం. పేదల పాలిట గొప్ప వరం.

● జిల్లా కాంగ్రెస్ నాయకులు పులిపలుపుల రాములు గౌడ్ వేములకొండ గ్రామం .



సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 29. మీడియాతో మాట్లాడుతూ.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం రైతులకీ చుట్టమని,పేదల పాలిట గొప్ప వరమని.
ధరణి వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటికీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఆర్ఓఆర్ 2025 చట్టం భూభారతితో సులభంగా పరిష్కారం అవుతుందన్నారు.
ధరణి రిజిస్ట్రేషన్ లో పొరపాటు జరిగితే సరిదిద్దుకునే అవకాశం ఉండేది కాదని ఏదైనా అభ్యంతరాలు ఉంటే రైతులు సివిల్ కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన నూతన చట్టం మొత్తం పారదర్శకంగా ఉంటుందని గ్రామీణ ప్రాంతాల్లో సాదా బైనామతో కొనుగోలు చేసి పట్టా మార్పిడి కోసం దరఖాస్తు చేసుకున్న వారి భూముల సమస్యలు కూడా తీరనున్నాయన్నారు,భూ భారతి చట్టం రైతుల చుట్టమని,భూ వివాదల శాశ్వత పరిష్కారానికి తెచ్చిందే భూ భారతి చట్టమని ఆయన అన్నారు.ప్రతి వ్యక్తికి ఆధార్ లాగా ప్రతి భూమికి భూదార్ సంఖ్య కేటాయింపుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోందన్నారు,ఏవైనా భూ సమస్యలు ఏర్పడితే కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ ప్రవేశ పెట్టారని ఎమ్మార్వో,ఆర్డీవో,జేసీ,కలెక్టర్ కు అప్పీలు చేసుకొని సమస్య పరిష్కరించుకోవచ్చన్నారు,ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించడంతో రైతులకు అన్ని సేవలు గ్రామంలోనే అందుతాయన్నారు,ఈ నూతన చట్టం పై రైతులకు,ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం ప్రజాపాలనకు నిదర్శనమన్నారు,రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు,ప్రజలకు అన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ లకు జిల్లా రైతాంగం పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.


## నూతన వడ్డెర సంఘం అధ్యక్షులుగా దుంప వెంకటేష్ ఎన్నిక

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ యం మండలం రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన దుంప వెంకటేష్
ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బొంత అంజయ్య,ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెర జాతిని మన రాష్ట్రంలోని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. అదేవిధంగా ఆ రోజుల్లో ఒక ఇల్లు నిర్మించుకోవడానికి మొదటగా మనం బండ పైన కొట్టిన రాయి తోనే,ఇల్లు నిర్మాణం జరిగేది అదేవిధంగా మనకు ఈ రోజుల్లో బోరుబండ్లు అనేది వచ్చి మన పనికి పతనానికి దారితీసాయి. ఆ రోజుల్లో వ్యవసాయం చేయుటకు మనము కుడికలు తీసి బావులు తవ్వే వాళ్లం, కనుక మనకు పనిలో అన్ని యంత్రాలు వచ్చాయి అని అన్నారు.మనందరం కలుస్తట్టుగా ఉండి ముందుకు నడవాలని ఏ సమస్య వచ్చినా పరిస్థితి పరిష్కరించే విధంగా మసులుకోవాలని తెలిపారు.ముఖ్యఅతిథిగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను నోముల మహేశ్వర్ రెడ్డి వీరిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బొంత రాములు వరికుప్పల కిష్టయ్య,వడ్డెర సంఘం అధ్యక్షులు దుంప వెంకటేశ్,ఉపాధ్యక్షులు బొంత అంజయ్య, ప్రధాన కార్యదర్శి వరికుప్పల మల్లేష్, కార్యదర్శులు బొంత కిష్టయ్య, వరికుప్పల నరేష్,కోశాధికారి బొంత ఐలయ్య, సహాయ కార్యదర్శి బొంత అనిల్, వరికుప్పల శేఖర్, కొమ్మరాజుల నరసింహ, క్రియాశీలక సభ్యులు పల్లపు విజయ్,బొంత మల్లేష్, వరికుప్పల వెంకన్న,బొంత నరసింహ ను ఎన్నుకున్నారు. తైత వడ్డెర సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాస్ పథకంలో ఐదు శాతం దివ్యాంగులకు కల్పించాలి

యాదాద్రి జిల్లా కోఆప్షన్ కన్వీనర్ సభ్యులు లోడి ధనంజయ్ గౌడ్



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :రాజీవ్ యువ వికాస్ పథకంలో ఐదు శాతం రిజర్వేషన్లు దివ్యాంగులకు కల్పించాలని ఎంపిక విధానంలో మొదటి ప్రాధాన్యత దివ్యాంగులకు గుర్తించాలని కచ్చితంగా ఆదేశాలు ఎమ్మెల్యేలకు సంబంధిత అధికారులకు మరియు ఎంపీడీవో గార్లకు గ్రామ అధికారులు కూడా దివ్యాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు జారీ చేయవలసిందిగా వికలాంగుల హక్కులపోరాట సమితి యాదాద్రి జిల్లా కో ఆప్షన్ కన్వీనర్ సభ్యులు లోడి ధనుంజయ్ గౌడ్ తెలిపారు

# సైబర్ నేరాలపై అవగాహన, చేగుంట ఎస్సై శ్రీ చైతన్య రెడ్డి




**ఏప్రిల్ 29 ( సి కె న్యూస్) చేగుంట** :మెదక్ జిల్లా చేగుంట పట్టణంలో సైబర్ నేరాలపై మెదక్ జిల్లా ఎస్పీ ఆదేశానుసారంగ చేగుంట ఎస్ఐ శ్రీ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో ఏఎస్ఐ రాంబాబు, ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు,వారు మాట్లాడుతూ, మండలంలో ఉన్న ప్రజలు, మీకు ఎవరు ఫోన్ చేసినా, ఓటిపి చెప్పమంటే చెప్పకూడదు, మేమే బ్యాంకు నుంచి ఫోన్ చేసినాము, మీకు జాబ్ వస్తది, మీరు ముందుగా మాకు కొన్ని డబ్బులు కట్టమని, మీకు ఫోన్ చేస్తే మేము బ్యాంకుకు వస్తామని, వారికి జవాబు మీరే ఇవ్వాలి, ఇలాంటి మోసపూరిత ఫోన్ కాల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు చెప్పారు ఎవరైనా సైబర్ నేరాలకు మోసపోతే, అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్ కు కానీ, 1930 కు కానీ ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని వారు కోరారు,ఈ కార్యక్రమంలో, ఎస్ఐ శ్రీ, చైతన్య రెడ్డి, బిక్యనాయక్ ఎస్ఐ 2, ఏఎస్ఐ రాంబాబు,కానిస్టేబుల్, వెంకటేష్, రవీందర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు,

## కుత్బుల్లాపూర్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి




**సికే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్** :మేడ్చల్ జిల్లా లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కార్యకర్తల విస్తృత సాయి సమావేశం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారితో పాటు మేడ్చల్ మల్కాజ్గిరి నియమించబడ్డ అబ్జర్వర్ లు బడంగ్పేట్ మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, దుర్గం భాస్కర్, డివిజన్ మున్సిపల్ కార్పొరేషన్ల అధ్యక్షుల నియామకం కోసం పేర్లను పరిశీలనకు తీసుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ టీపీసీసీ జనరల్ సెక్రటరీ నర్సారెడ్డి భూపతి రెడ్డి టీపీసీసీ జనరల్ సెక్రటరీ సొంటి రెడ్డి పున్నారెడ్డి గారు మేడ్చల్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి గారు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, బ్లాక్అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బొంగునూరు ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ సెక్రెటరీ రఫియా బేగం, అన్ని మున్సిపల్ డివిజన్ కార్పొరేషన్ అధ్యక్షులు అనుబంధ సంస్థల అధ్యక్షులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతగా ప్రజా ప్రభుత్వం పాలన....

## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- జూన్ 2న యువతకు రాజీవ్ యువ వికాసం పథకం అమలు
- నేలకొండపల్లి మండలంలో పర్యటించి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -29:**అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

మంగళవారం మంత్రివర్యులు నేలకొండపల్లి మండలంలో పర్యటించి నాచేపల్లి గ్రామంలో కొత్త కొత్తూరు నుండి వల్లభి వరకు ప్లాన్ నిధులు 40 లక్షలతో చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు, సుర్దేపల్లి గ్రామంలో సుర్దేపల్లి నుండి కిష్టారం హై లెవెల్ బ్రిడ్జి వరకు 35 లక్షలతో చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత పాలకుల వైఫల్యాల కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత నిస్తూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని అన్నారు.

ఆర్థిక వ్యవస్థను బాగు చేసుకుంటూ, పేదవాడి కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు మన మధ్యలో ఉన్నాయని అన్నారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేశామని అన్నారు.

రాబోయే రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న యువతకు రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తామని అన్నారు. వరదల వల్ల ఇబ్బందులు పడకుండా 40 లక్షల రూపాయలతో కొత్త కొత్తూరు నుండి వల్లభి వరకు సిసి రోడ్డు నిర్మించుకుంటున్నా మని, రాబోయే 45 రోజుల గడువు లోగా ఈ పనిని పూర్తి చేసుకుంటామని అన్నారు. వరదలకు దెబ్బతిన్న రోడ్డులో పూర్తి స్థాయిలో పనులు చేశామని, గ్రామాలలో అవసరమైన చోట్ల నూతన రోడ్ల నిర్మాణం పూర్తి చేసామని, పెండింగ్ ఉన్న చిన్న రోడ్డు పనులు కూడా భవిష్యత్తులో పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఈఈ యుగంధర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం 2025 అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ ,**

**భద్రాచలం ఆర్ డి ఓ దామోదర్ రావు.**

**భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచం పినపాక ఎమ్మెల్యే పాయం.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 29,**బూర్గంపాడు మండల కేంద్రంలో రైతు వేదికలో నిర్వహిస్తున్న భూ భారతి అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లిపినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు , జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ భద్రాచలం ఆర్ డి ఓ దామోదర్ , అనంతరం ఎమ్మెల్యేని, జిల్లా కలెక్టర్ ని, ఆర్ డి ఓ ని సత్కరించి పూల గుచ్చముతో స్వాగతం పలికిన బూర్గంపాడు ఎమ్మార్వో ముజాహిద్ , ఎంపీడీవో , ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ భారతి చట్టం అవగాహన సదస్సుకు హాజరై రైతులకు పలు అంశాలు జిల్లా కలెక్టర్ వివరించారు అని భూ భారతి ద్వారా రైతుల భూములు సర్వే చేయించి హద్దులు నిర్ణయించి మ్యాపులతో సహా రిజిస్ట్రేషన్ సమయం లో ఇస్తారన్నారు.. దీని వల్ల భూములు కబ్జా చేయడానికి అవకాశం ఉండదని రైతులు తమ భూములను ఆన్ లైన్లో చూసుకునే అవకాశం ఉంటుందని. గతంలో ఏవైనా భూ సమస్యలు వస్తే కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని భూ భారతితో 90శాతం తహసీల్దార్ వద్దే పరిష్కారం అవుతాయని తెలిపారు..లేదంటే ఆర్డీవో,కలెక్టర్లకు అప్పీల్ చేసుకోవచ్చన్నారు, భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టం పై అవగాహనను ఏర్పరచుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.

ఈ యొక్క కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏ డి ఓ తాతారావు, బూర్గంపాడు ఎమ్మార్వో ముజాహిద్ , ఎంపీడీవో , ప్రభుత్వ అధికారులు, బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గంపూడి కృష్ణారెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యూవజన నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం...

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా భూ భారతి చట్టం
- నేలకొండపల్లి మండలం, సుర్దేపల్లి గ్రామంలో భూ భారతి చట్టంపై నిర్వహించిన రైతు సదస్సులో పాల్గొన్న మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -29 :** ప్రభుత్వం రూపొందించిన భూ భారతి చట్టం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

మంగళవారం మంత్రివర్యులు నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద భూ భారతి చట్టం - 2025 పై నిర్వహించిన రైతు సదస్సులో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావులతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రతి రైతుకు భరోసా, భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు శ్రమించి, మేధావులతో చర్చించి పేదలకు మంచి జరగాలనే తపనతో భూ భారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. చట్టాన్ని రూపొందించే ముందు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ చట్టాన్ని రూపొందించామని అన్నారు. గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చి 3 సంవత్సరాలు గడిచిన రూల్స్ తీసుకుని రాలేదని, తమ ప్రభుత్వం భూ భారతి చట్టం రూల్స్ ప్రవేశపెట్టిందని, ఈ నిబంధనల ప్రకారం సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు. నేలకొండపల్లి మండలంలో 23 రెవెన్యూ గ్రామాలలో నేటికీ 20 గ్రామాలో రెవెన్యూ సదస్సులు పూర్తయ్యాయని, రేపు మరో 3 బృందాలు 3 గ్రామాలలో పర్యటిస్తాయని , ఇప్పటివరకు సుమారు 2380 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

మండలంలో ఎక్కువగా పెండింగ్ ఉన్న సాదా బైనామా చట్టం సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం సాదా బైనమా దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ధరణి చట్టంలో సాదా బైనమా ఊసే అసలు లేదని అన్నారు.

తమ భూములు ధరణి వల్ల ఇంకా తమ పేరిట నమోదు కాలేదని అనేక మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ధరణి చట్టం వల్ల ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి ఉండేదని, కానీ భూ భారతి చట్టంతో ప్రజల వద్దకే అధికారులు వారి వారి గ్రామాలకు వచ్చి ఒక్క రూపాయి తీసుకోకుండా భూ సమస్యలను పరిష్కరిస్తారని మంత్రి తెలిపారు.

గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను, వీఆర్ఏ, వీఆర్ఓ వ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని, ప్రజా ప్రభుత్వంలో గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించి, అర్హులైన వారిని మళ్లీ తీసుకువచ్చి గ్రామాలలో ఎటువంటి భూ సమస్య ఉన్న అక్కడే పరిష్కారం చూపిస్తామన్నారు.



కోర్టులో లేని ప్రతి భూ సమస్య పరిష్కరించడమే భూ భారతి ముఖ్య ఉద్దేశం అన్నారు. ఎవరి పేరుతో ఎంత భూమి ఉందో అది వారికే చెందేలా చూస్తామన్నారు. రాష్ట్రంలో 6 వేల మంది ప్రైవేటు సర్వేయర్లను మరో 15 రోజులలో శిక్షణ ఇచ్చి, మండలాలకు ఇవ్వనున్నామని, 1000 మంది ప్రభుత్వ సర్వేయర్లను నియమించనున్నామని మంత్రి తెలిపారు. మ్యాప్ పై సర్వే సంతకంతో కంప్యూటర్ లో అప్ లోడ్ చేస్తేనే రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ జరిగేలా వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మనస్సాక్షిగా పేదవారికి మేలు చేయాలని అద్భుతమైన ఈ చట్టాన్ని చేసుకున్నామని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్ ల సమావేశం నిర్వహించి భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించాలని స్పష్టంగా చెప్పారని, మొదటగా నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టు క్రింద తీసుకున్నామని, జూన్-2 లోపు ఎంపిక చేసిన 4 పైలెట్ గ్రామాల భూ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఒక్కో మండలానికి ఇదే తరహాలో ప్రతి రెవెన్యూ గ్రామానికి ఇదే పద్ధతిలో అధికారులు రైతుల వద్దకు వస్తారని, రైతుకు ఎటువంటి సమస్య లేకుండా పూర్తి భద్రత కల్పిస్తామన్నారు.

ఇందిరమ్మ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని, తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రాజకీయాలకు అతీతంగా అందరూ వినియోగించు కోవాలని అన్నారు. భూ హక్కులు ఉన్న రైతులకు న్యాయం జరిగేలా తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు వ్యవస్థ ఏర్పాటు చేశామని మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పేదల కోసం అమలు చేస్తున్నామని అన్నారు.

కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వం భూ పరిపాలనలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుడుతూ ధరణి స్థానంలో సరళమైన భూ భారతి పోర్టల్ ను ప్రవేశపెట్టిందని అన్నారు. భూమి స్వభావం, కొలతలు, ఎక్కడ ఉంది తెలితేనే భూ సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని, వీటిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు.

1910 - 1930 మధ్య నైజాం కాలంలో భూ సర్వే జరిగాయని అన్నారు. భూ సమస్యల పరిష్కారం సర్వేతోనే సాధ్యం అవుతుందని, భూ సర్వే ను భూ భారతి చట్టంలో పొందు పర్చడం జరిగిందని అన్నారు. జి.పి.ఎస్ సాంకేతికతో కూడిన యంత్రాలతో సర్వే చేపట్టడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి సర్వేయర్లను కేటాయించి సర్వే పూర్తి చేస్తామని, మండలంలో సర్వేయర్ సర్వే సరిగా జరిగినట్లు ధ్రువీకరణ జరుపుతారని అన్నారు.

భూమి కొలతలు, ఎక్కడ ఉందో తెలిసిన తర్వాత యాజమాన్య హక్కు తేల్చాల్సి ఉంటుందని అన్నారు. సాధా బైనామా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్న వాటిని పరిష్కరించి పట్టాలు అందించేందుకు భూ భారతి చట్టంలో సౌలభ్యం కల్పించామని అన్నారు.

వారసత్వ భూములకు రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేసే ముందు తప్పనిసరిగా కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ చేయాలని, తర్వాత మాత్రమే భూ హక్కుల బదలాయింపు జరగాలని కొత్త చట్టంలో చేర్చుకున్నామని, దీని వల్ల వివాదాలకు తావు లేకుండా ఉంటుందని అన్నారు.

భూ హక్కుల రికార్డుల్లో తప్పులు జరిగితే అప్పీల్ చేసుకునేందుకు గతంలో సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ కోర్టులలో పరిష్కారం దొరుకుతుందని అన్నారు. నిర్దేశిత సమయంలో ప్రజలకు సేవలు అందేలా చట్టంలో అధికారులపై బాధ్యత పెట్టడం జరిగిందని అన్నారు. భూ హక్కుల రికార్డు మ్యూటేషన్ దరఖాస్తులను 30 రోజుల లోగా పూర్తి చేయాలని, చేయని పక్షంలో దరఖాస్తు ఆటోమేటిక్ గా ఆమోదం పొందుతుందని అన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా భూ సమస్యల పరిష్కారం, పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కోసం గత పది సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారని, ఇవి రెండు అంశాలు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా జరుగుతున్నదని తెలిపారు.

భూ సమస్యలపై రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన తమ చేతిలో లేదని ఆనాడు పరిష్కరించ లేకపోయామని, ఏ సమస్య పరిష్కారం ఉన్న కోర్టుకు వెళ్లాలని కాలయాపన చేసేవారని, నేడు తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం మేరకు భూ భారతి చట్టం ప్రవేశపెట్టి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

అనంతరం రైతు సదస్సులో పాల్గొన్న పలువురు రైతులు తమ భూ సమస్యలను రెవెన్యూ శాఖ మంత్రి పరిష్కరించాలని కోరారు. తమ ఆధీనంలో ఉన్న భూమికి పట్టాలు లేవని, సీలింగ్ భూములు పంపిణీ, సాదా బైనామా భూముల పరిష్కారం, వారసత్వ భూముల వివాదాల పరిష్కారం కోరుతూ రైతులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

అనంతరం మంత్రి కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహారావు, ఏడి అగ్రికల్చర్ సరిత, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లాటరీ ద్వారా పారదర్శకంగా మూతబడిన 2 బార్ల కేటాయింపు ఖరారు - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -29:** లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మూతబడిన 2 బార్ల లైసెన్స్ దారులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మూతబడిన రెండు బార్ లకు సంబంధించి లైసెన్స్ దారుల ఎంపిక ప్రక్రియలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.

జిల్లాలో మూతబడిన రెండు 2బీ బార్లకు 112 మంది అభ్యర్థుల ద్వారా 145 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిన బార్ల లైసెన్స్ దారుల ఎంపిక చేశామని అన్నారు. బార్ల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

లాటరీ ద్వారా సీరియల్ నెంబర్ 13 కు సంబంధించి జుట్టుకొండ లక్ష్మీ నారాయణ, సీరియల్ నెంబర్ 135 కు సంబంధించి గుండవరం రాజేశ్వర రావు లను లైసెన్స్ దారులుగా ఎంపిక చేసినట్లు, వీరు ప్రభుత్వం నిర్దేశించిన ఎక్సైజ్ టాక్స్ వెంటనే చెల్లించి కన్ఫర్మేషన్ లెటర్ తీసుకోవాలని సూచించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.




ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వై. వేణుగోపాల్ రెడ్డి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి. కృష్ణ, ఎక్సైజ్ అధికారులు, దరఖాస్తు దారులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# -మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**-అఖిల పక్ష కార్మిక సంఘాల సంయుక్త సమావేశం పిలుపు**



సికె న్యూస్ ప్రతినిధి/ఖమ్మం: దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఈ చర్యను నిరసిస్తూ మే 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ప్రజలకు అఖిల పక్ష కార్మిక సంఘాల సంయుక్త సమావేశం పిలుపునిచ్చింది. మంచికంటి భవన్లో అఖిలపక్ష కార్మిక సంఘాల జిల్లా స్థాయి సంయుక్త సమావేశం మంగళవారం జరిగింది. సమావేశానికి ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే. వెంకటేష్, టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సూర్యం, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు -పాల్వంచ కృష్ణ, ఐఎన్టియు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కె. రాంసింగ్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ కార్మికులకు సంబంధించి ఏ చట్టాన్ని కార్మికుల పట్ల అభిమానంతోనో, వారి బాధలు గమనించో ఏ ప్రభుత్వం చేయలేదని భారతదేశ కార్మిక వర్గం -అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనక దశాబ్దాల పోరాటం దాగి ఉందన్నారు. అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాసేందుకు సిద్ధమైందన్నారు. మోడీ యాజమాన్యాల లేదా శ్రమ దోపిడీదారుల పక్షాన పని చేస్తున్నారని కార్మిక సంఘాల నేతలు ఆరోపించారు. కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయకుండా ఉన్న చట్టాలను తొలగించి కార్మికులకు పని భద్రత లేకుండా చేస్తున్నారని వారు ఆరోపించారు. దశాబ్ద కాలంలో -మోడీ ప్రభుత్వం సంఘటిత అసంఘటిత కార్మికుల కొరకు ఖర్చు చేసిన మొత్తం లక్ష కోట్లు కూడా లేదని కాని కార్పొరేట్ సంస్థల కోసం రూ. 16.53 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారని వారు తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పెరిగిన ధరలు, జీవన వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని కనీస వేతనాన్ని పెంచాల్సింది పోయి -తగ్గించిందన్నారు. రోజుకు రూ.70లకు కనీస వేతనాన్ని కుదించడం కార్మికుల పట్ల కక్ష సాధింపు చర్యగా వారు అభివర్ణించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా జరిగే ఈ సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు మద్దతునివ్వాలని సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ఏఐటియుసి జిల్లా -అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, నరాల నరేష్ నాయుడు (ఐఎన్టియుసి), విష్ణువర్ధన్ (సిఐటియు). ఎ. వెంకటరెడ్డి, ఐ. వెంకన్న అధ్యక్షత వహించగా -ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, సిఐటియు కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, టియుసిఐ జిల్లా కార్యదర్శి జి. రామయ్య, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు నీలం రాజేష్, ఐఎన్టియు నాయకులు గుగులోత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే వేడుకలను ఘనంగా నిర్వహించండి

**● సిపిఐ నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా**



సికె న్యూస్ ప్రతినిధి/ఖమ్మం: మారిన రాజకీయ పరిస్థితులు హరించబడుతున్న కార్మిక హక్కుల నేపథ్యంలో మేడేను ఘనంగా నిర్వహించాలని సిపిఐ నగర కార్యదర్శి ఎస్కె జానిమియా కోరారు. వాడ వాడలా అరుణ పతాకాలను ఆవిష్కరించి కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ప్రతిన బూనాలన్నారు. సిపిఐ వన్టేన్ ఏరియా సమావేశం మంగళవారం యాకూబ్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జానిమియా మాట్లాడుతూ అనేక దశాబ్దాల పాటు కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను మోడీ ప్రభుత్వం హరించివేస్తుందన్నారు. లేబర్ కోడ్స్తో కార్మికుల భవిష్యత్తు యూనియన్ల మనుగడ కూడా ప్రశ్నార్థకంగా మారిందన్నారు. అన్ని రంగాల కార్మికులపైన లేబర్ కోడ్స్ పనిచేస్తాయని మారిన రవాణా చట్టాల నేపథ్యంలో ఆటో డ్రైవర్ల మొదలు ప్రతి ఒక్కరు ఇబ్బందులు పడక తప్పదని జానిమియా తెలిపారు. సంపద పోగుపడుతున్న నేపథ్యంలో కార్మిక హక్కుల కోసం ఎర్ర జెండాల నీడలో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న కాలంలో కార్మిక హక్కుల -పరిరక్షణ, బడుగు, బలహీన వర్గాల జీవనోపాధిలో మార్పుకై పోరాటాలే మార్గమన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి పగడాల మల్లేష్, సిపిఐ నాయకులు వరద నర్సింహారావు, మాడుగుల నాగేశ్వరరావు, మాలకొండయ్య, మెంటెం రవి, కారం సామెలు, యాతం భూపాల్రెడ్డి, సిద్ది శ్రీనివాసరావు, నర్సింహారావు, శీలం నాగేశ్వరరావు, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం పట్టణంలోని నాయి బ్రాహ్మణ కాలనీ బురహాన్ పురం నాయి బ్రాహ్మణ లక్ష్మి కళ్యాణమండపం నందు తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్రస్థాయి నాయకులచే ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులుగా శ్రీ తూముల నాగభూషణం, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఆలేటి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులుగా ఆలేటి వెంకటప్పయ్య, గౌరవ సలహాదారులుగా శ్రీ లింగంపల్లి అప్పారావు వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుంటి సురేష్, గుండె మెడ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా గొల్లపూడి వీరన్న, జాయింట్ సెక్రెటరీగా నాగవెల్లి రామచందర్ ఎన్నుకోవడం జరిగింది

పై కమిటీని రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో మండల అధ్యక్ష కార్యదర్శులు చేత ఏకగ్రీవంగా ఎన్నుకో బడింది.

పై జిల్లా నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక మెయిన్ బాడీని రాష్ట్ర కార్యదర్శి శ్రీ గంగుల శ్రీనివాస్ నాయుడు చే ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర నాయకులు రాష్ట్ర నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక కార్యదర్శి గొంగుల శ్రీనివాస్ నాయి మరియు రాష్ట్ర సీనియర్ నాయకులు శ్రీ కందుల సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి మానాల కిషన్ నాయి వారి తండ్రి గారికి సీరియస్ గా ఉన్నందున చరవాణి ద్వారా వారి సందేశాన్ని ఈ సమావేశానికి వచ్చినటువంటి వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులకు వినిపించడం జరిగింది. రాష్ట్ర ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ వారు కూడా చరవాణి ద్వారా సందేశాన్ని సమావేశంలో వివరించడం జరిగింది.

పై కార్యక్రమానికి గౌరవ ముఖ్యఅతిథిగా ఆర్టిఏ డైరెక్టర్ శ్రీ గజ్జెల్లి వెంకన్న . ఖమ్మం జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు మాదారపు హరినాథ్ , సీనియర్ సభ్యులు దేవరకొండ శ్రీనివాస్ నాయి, కుదురుపాక శ్రీహరి తదితరులు హాజరైనారు.

ఖమ్మం జిల్లాలోని వివిధ మండల అధ్యక్ష కార్యదర్శులు, వివిధ మండల బాధ్యులు నాయి బ్రాహ్మణ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట : మేయర్ నీరజ



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం ఇందిరమ్మ రాజ్యంలో ప్రజారోగ్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేశారని ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు.

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు సూచన మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ నీరజ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యర్రం బాలగంగాధర్ తిలక్ తో కలిసి ఇంటింటికి తిరిగి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమం 17 వ డివిజన్ శ్రీనివాస్ నగర్ మెయిన్ రోడ్డు సత్య సాయిబాబా గుడి ఆర్చి దగ్గర ప్రారంభమైయింది. 31, 33,34 , 47, 48డివిజన్ ల్లో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న నగరపాలక సంస్థ మేయర్ నీరజ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమగ్ర అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. పనుల ఒత్తిడి కారణంగా తుమ్మల కార్యక్రమానికి రాలేకపోయారని మంత్రి సూచనల మేరకు తామీ కార్యక్రమం నిర్వహించామని నీరజ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు,శ్రేణులు సకాలంలో కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేశారని యర్రం బాలగంగాధర్ తిలక్ కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో.. ఏ ఎమ్ సి డైరెక్టర్ బోజడ్ల, సత్యనారాయణ,ఓబీసీ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్ , కార్పొరేటర్ కన్న%శీ% వైష్ణవి ప్రసన్న కృష్ణ, మాజీ కౌన్సిలర్లు సింగం అంజయ్య, బెడదమ్ సత్యనారాయణ , నాలం సతీష్ దానాల వెంకటరమణ, , లక్కీ ఉపేందర్ సాధు శంకర్,, నల్లపు శ్రీనివాస్ , లింగం పల్లి సైదులు, బాలిని శ్రీనివాస్, తురక వీరభద్రమ్, గెల్లా కృష్ణవేణి,
పిడుగు మల్లికార్జున్
పిడుగు ఉపేందర్ , బొమ్మగాని సైదులు, రేగు, లింగస్వామి,జానీ సురేషు పుల్లయ్య యస్ కె జాకీర్ , యస్ కె యూసఫ్, యస్ కె జానీ యస్ కె పాషా, భూమా నాగరాజు,నాగవరపు ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# కడుపు ఎందుకు మండుతోంది కేసీఆర్...!

- ఇందిరమ్మ రాజ్యంలో పేదోడు సన్న బియ్యం తింటున్నందుకా లేక ఇందిరమ్మ ఇళ్లు పేదోళ్లకు ఇస్తున్నందుకా...?
- పింక్ కలర్ షర్ట్ వేసుకుంటే చాలు....మీరు వారికి ధరణి చట్టాన్ని చట్టం చేశారు
- అనాలోచితంగా .... ఆర్భాటంగా ధరణిని తీసుకోచ్చారు
- మేము తీసుకొచ్చిన భూ భారతి చట్టం పార్టీలతో సంబంధం లేకుండా అందరికీ న్యాయం చేస్తుంది
- ధరణితో వచ్చిన నష్టాన్ని... కష్టాన్ని పూడ్చేందుకే కొత్త చట్టం తెచ్చాం
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నేలకొండపల్లి మండలం సుర్దేపల్లిలో భూ భారతి చట్టం పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరు

సి కె న్యూస్ ప్రతినిధి నేలకొండపల్లి : మొన్న వరంగల్ లో జరిగిన సభలో ఈ రాష్ట్రాన్ని చూస్తుంటే కడుపు మండుతోంది అని మాట్లాడారు కేసీఆర్ గారు... ఇందిరమ్మ రాజ్యంలో పేదోడు సన్న బియ్యం తింటున్నందుకా...! ఇందిరమ్మ ఇళ్లు పేదోళ్లకు ఇస్తున్నందుకా...? లేక రైతు సోదరులకు రుణమాఫీ సక్రమంగా చేసినందుకా...? ఎందుకు అని అడుగుతున్నాను అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భూ భారతి - 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సుర్దేపల్లిలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వం అనాలోచితంగా ... ఆర్భాటంగా ధరణి చట్టాన్ని రూపొందించిందన్నారు. పింక్ కలర్ షర్ట్ వేసుకున్న వారందరికీ చట్టాన్ని చుట్టం చేశారని ఆరోపించారు. వారి హయంలో మూడున్నరేళ్ల పాటు ధరణి ఉన్నా కనీసం విధివిధానాలు రూపొందించలేదని విమర్శించారు. ధరణి చట్టం వల్ల ఎంతో మందికి నష్టం జరిగింది తప్ప లాభం జరగలేదని తెలిపారు. ఆ నష్టాన్ని , కష్టాన్ని పూడ్చేందుకే భూ భారతి చట్టాన్ని ఇందిరమ్మ రాజ్యంలో.... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తీసుకు రావడం జరిగిందన్నారు. 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాక... ఆ చట్టాల్లో ఉన్న మంచి చెడులను అన్నింటినీ మేధావులు, రిటైర్డ్ అధికారులు, సీనియర్ కలెక్టర్లు తో చర్చించి పేదోళ్లకు న్యాయం జరిగే విధంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. సమస్య ఏదైనా దానికి భూ భారతి తో శాశ్వత పరిష్కారం జరిగేలా ఈ చట్టం పనిచేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికి మాత్రమే చట్టం పనిచేయదని పార్టీలకు అతీతంగా ఏ పార్టీకి చెందిన వారైనా వారి సమస్యల్లో న్యాయం ఉంటే కచ్చితంగా వారికి ఈ చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మేము తీసుకొచ్చిన చట్టంలో విధి విధానాలను వందరోజుల్లోనే రూపొందించి వాటిని ప్రజలకు అంకితం చేసే కార్యక్రమం ఈ నెల 14వ తేదీన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున నిర్వహించడం జరిగిందన్నారు. ఈ చట్టం ప్రజలందరికీ చుట్టంలా పనిచేస్తుందని హామీ ఇచ్చారు.



## నేడు నిర్వహించనున్న శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి.......

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :నేడు (ఏప్రిల్ 30) ఉదయం 9.00 గంటలకు కలెక్టరేట్ లో నిర్వహించు శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించనున్నట్లు, ఏప్రిల్ 30న ఉదయం 9.00 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారి చిత్రపటానికి పూలమాలాంకరణ జరుగుతుందని తెలిపారు.

ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ కులస్థులు, కుల సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యకు త్వరలో పరిష్కారం

**టియుడబ్ల్యుజె (ఐజెయు) నేతలతో మంత్రి పొంగులేటి**



సికె న్యూస్ ప్రతినిధి -ఖమ్మం:రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యకు త్వరలో పరిష్కారం చూపుతామని రాష్ట్ర సమాచార ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.రాష్ట్ర కమిటి పిలుపుమేరకు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు మంగళవారం సాయంత్రం ఖమ్మం నగరంలోని సర్దార్ పట్టేల్ స్టేడియం హెలిప్యాడ్ వద్ద మంత్రి పొంగులేటికి వినతిపత్రాన్ని అందజేశారు. అక్రిడేషన్ల గడువు పూర్తి అయ్యి పది నెలలు పూర్తి అయినప్పటికి ఇంకా కొత్త అక్రిడేషన్ల కార్డులను మంజూరు చేయకపోవడంపై మంత్రి స్పందిస్తూ కొత్తగా అక్రిడేషన్ల జారీపై మార్గదర్శకాలను తయారు చేసేందుకు ఒక కమిటిని ఏర్పాటు చేయగా ఆ కమిటి నివేధిక ను కూడా అందజేసిందని, ఆ నివేదికను పరిశీలించి ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు.ఈ నివేధకంపై ఇంకా ఏమైనా ఉంటే అందరితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.జర్నలిస్టుల సంక్షేమం, హెల్త్ కార్డులు,ఇళ్ళ స్థలాలు ఇతరాత్ర సమస్యలపై త్వరలో జర్నలిస్టు సంఘాలతో కూడా సమావేశం అవుతామన్నారు.ఈ సందర్భంగా టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ పలు సమస్యలను మంత్రి ద్రష్టికి తీసుకెళ్ళారు.గత 60 సంవత్సరాలలో జర్నలిస్టుల వృత్తి నిర్వహణకు సంబంధించి అనేక కమిటీలను, సంక్షేమ కార్యక్రమాలను సాధించుకుందని అయితే గత పదేళ్ల కాలంలో అవి సరిగ్గా అమలు కాకుండా పోయాయని వీటన్నిటినీ సరిదిద్ది జర్నలిస్టులు, మీడియా సంస్థలు స్వేచ్ఛగా పనిచేసే వాతావరణం కల్పించవలసిందిగా కోరారు . తెలంగాణ స్టేట్ లెవెల్ మీడియా అక్రెడిటేషన్ కమిటీ , తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ.వేజ్ బోర్డు సిపార్సుల అమలును పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీ.జర్నలిస్టులపై దాడుల నిరోధక హైపవర్ కమిటీ లను అధికారికంగా ఏర్పాటు చేయాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న మాదిరిగా జర్నలిస్ట్స్ హెల్త్ స్కీమ్ ను సమర్థవంతంగా అమలు చేయాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్యను కూడా సత్వరమే పరిష్కరించాలని కోరారు.ఖమ్మం నియోజకవర్గంలో కొన్ని దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలకు సంబంధించి గత ప్రభుత్వం " స్థంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సోసైటి"కి 23.2 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ అనాటి మంత్రి వర్గం తీర్మాణం చేసి జీవోలను కూడా వెలువరించాయి.కావున స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటికి కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని వెంటనే సోసైటికి అప్పగించే విధంగా తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేయగా దానికి మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించి త్వరలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం గుర్తింపు పొందిన యూనియన్ లతో సమావేశం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు)జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు మైనోద్దిన్, సీనియర్ జర్నలిస్టు ,ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ నలజాల వెంకట్రావ్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేన్ ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్ రావు, జనార్ధనాచారి, పసుపులేటి సత్యనారాయణ, నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, ఏలూరు వేణుగోపాలరావు,
మేడి రమేశ్, కళ్యాణ్, గోసుల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్స్ 4000 వేల కోట్ల ను తక్షణమే విడుదల చేయాలి

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ వినతి పత్రం**



సికె న్యూస్ ప్రతినిధి:ఖమ్మం జిల్లా కలెక్టర్ మూజామ్మిల్ ఖాన్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి తో కలిసి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ వినతిపత్రాన్ని అందజేశారు . అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల బకాయి స్కాలర్షిప్స్ నీ వెంటనే చెల్లించాలని , విదేశీ విద్యా పథకానికి అప్లై చేసుకున్న విద్యార్థుల స్కాలర్షిప్స్ కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు . జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాలతో నేడు జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమ్మాని నిర్వహించడం జరిగింది అన్ని వారు తెలిపారు . ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ విద్యార్థులను నిర్లక్ష్యం చేసింది అన్ని బీసీ , ఎస్సీ , ఎస్టీ , ఈ బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్స్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే అమలులోకి తీసికువచ్చింది అని కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా విద్యార్థుల స్కాలర్షిప్స్ ఇవ్వడం లేదని అన్నారు . 3సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న విద్యార్థుల 4000 వేల కోట్ల స్కాలర్షిప్స్ తక్షణమే చెలించాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలోమహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి సుగుణ , ఖమ్మం టౌన్ అధ్యక్షుడు గద్దె వెంకటరామయ్య , ఖమ్మం పార్లమెంట్ ఇండిపేడెంట్ అభ్యర్థి ఎస్ కె రసూల్ , కేతనబోయేన నాగయ్య , సతీష్ , జానీపాషా తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు .

# చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేయాలి....

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- భూ భారతి క్రింద వచ్చే ప్రతి భూ సమస్య పరిష్కారించాలి
- ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి.
- మంత్రి నివాసంలో జిల్లా కలెక్టర్ తో కలిసి సంబంధిత అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించిన మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -29:** యాసంగి పంట చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం లోని తన నివాసంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ధాన్యం కొనుగోలు, భూభారతి చట్టం అమలు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రైతులు పండించిన చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేయాలని, సన్న రకం వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ అందించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, రైతులకు త్వరగా చెల్లింపులు చేసేలా వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.

యాసంగి పంటకు గాను జిల్లాలో 351 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 83 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, దీనికి గాను రైతులకు 85 కోట్ల 30 లక్షల రూపాయల చెల్లింపులు కూడా పూర్తి చేశామని, ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద మరో 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని అధికారులు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్స్ కు తరలించాలని మంత్రి అన్నారు

కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ కోతలు ఉండడానికి వీలులేదని, రైతులకు ఎక్కడ నష్టం రాకుండా చూసుకోవాలని, కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగుల కొరత రాకుండా చూసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు.

ఏప్రిల్ నెలాఖరు నాటికి భూభారతి రైతు సదస్సుల ద్వారా నేలకొండపల్లి మండలంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి రెవెన్యూ అధికారులకు సూచించారు. మనం 20 రెవెన్యూ గ్రామాలకు ఇప్పటివరకు 2380 దరఖాస్తులు స్వీకరించామని, వీటిలో వెంటనే పరిష్కారం చూపేందుకు అవకాశం ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు.

రైతులకు భూ భద్రత కల్పించేందుకు ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం పూర్తి స్థాయిలో వినియోగించాలని, సాదా బైనామా దరఖాస్తులను వంద శాతం పరిష్కరించాలని, భూ భారతి చట్టం రూల్స్ ను తూచా తప్పకుండా పాటించాలని, నిర్దేశిత సమయంలో దరఖాస్తుల పరిశీలన జరగాలని, కార్యాలయం చుట్టూ రైతులు తిరగాల్సిన అవసరం ఉండకుండా చూడాలని అన్నారు.

ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ చేయాలని అన్నారు. బేస్మెంట్ వరకు పూర్తి చేసుకున్న నిర్మాణాల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేస్తే లక్ష రూపాయ లను ప్రభుత్వం విడుదల చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ అందించిన లబ్ధిదారుల జాబితాను మరో సారి క్షేత్రస్థాయిలో పరిశీలించి అనర్హులు ఎవరైనా ఉంటే తీసి వేయాలని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్లను ప్రజలు గ్రౌండ్ చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని, ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఇబ్బందులు ఉంటే వారికి మహిళా సంఘాల ద్వారా రుణాలు అందజేయాలని మంత్రి సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిఎం సివిల్ సప్లయిస్ శ్రీలత, డిఏఓ పుల్లయ్య, డిసిఓ గంగాధర్, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ నల్లా నరసింహమూర్తి కి నీతి పూడి గణపతి రావు సేవా పురస్కారం

**అమలాపురం సికె న్యూస్ ప్రతినిధి**



మమతా స్వచ్ఛంద సేవా సమితి రిజిస్టర్ నెంబర్ 196/2023 ఆధ్వర్యంలో ఏప్రిల్ 30వ తేద బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరంలో ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా 30వ తేదీ బుధవారం పి. గన్నవరం బీమాల వెంకటేశ్వరరావు కాంప్లెక్స్ నందు మమతా స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు చేసిన సేవా మూర్తులను సన్మాని స్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, భారతీ సేవా రత్న అవార్డు గ్రహీత డాక్టర్ కోరుకొండ జాన్ తెలిపారు రెండు దశాబ్దాలుగా నడక ఆరోగ్య మంటూ నడక అంశంపై 117 పుస్తకాల రచించి ఉచితంగా ప్రజలందరికీ ఆరోగ్యం కోసం పంపిణీ చేస్తూ వాకర్స్ సంస్థకు సేవలు చేస్తూ మూడు దశాబ్దాలుగా పత్రిక రంగంలో జర్నలిస్టుగా , నాలుగు దశాబ్దాలుగా కవిగా , కళాకారుడిగా, నాటక రచయితగా ,సాహితీ రంగంలో సేవలు చేస్తున్న అమలాపురం పట్టణానికి చెందిన శ్రీ శ్రీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు, సాయి సంజీవిని వాకర్స్ యోగ ఆరోగ్య సేవా సంస్థ కార్యదర్శి,డాక్టర్ నల్లా నరసింహమూర్తి ని కార్మిక బాం ధ వు డు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, అభివృద్ధి సంక్షేమ ప్రదాత, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నగరం రిజర్వుడు నియోజకవర్గ శాసనసభ్యులు దివంగత నీతి పూడి గణపతి రావు పేరిట సేవా పురస్కారం కొరకు ఎంపిక చేసినట్లు కోరుకొండ జాన్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ అవార్డును డాక్టర్ నరసింహమూర్తి బుధవారం పి . గన్నవరం గ్రామంలో బుధవారం ఉదయం 10 గంటలకు ప్రముఖుల సమక్షంలో అందుకోనున్నారు. అవార్డు లభించినందుకు పట్టణ ప్రముఖులు నరసింహమూర్తిని అభినందించారు.

# కేంద్రానికి.. కనువిప్పు కావాలి..

- ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఖమ్మం జిల్లా..
- ఈనెల 30 వ తేదీ రాత్రి కులమతాలకతీతంగా స్వచ్ఛందంగా గృహ, వాణిజ్య సముదాయాలలో విద్యుత్ లైట్ల బంద్ నిరసన కార్యక్రమ%శీ%ను సక్సెస్ చేద్దాం..
- ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఖమ్మం జిల్లా యూనిట్ వెల్లడి....




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** విద్వేషం తో, అహంకార పూరిత ధోరణితో వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ%శీ% తీరుకు నిరసనగా

ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఖమ్మం జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో కుల మతాలకు అతీతంగా నిరసనల పర్వాన్ని ఉధృతం చేస్తున్నామని, అందులో భాగంగానే జిల్లా ప్రజలు తమ తమ నివాసాలు, వాణిజ్య సముదాయాలలో ఈనెల 30 వ తేదీ రాత్రి 9 గంటల నుంచి 9 గంటల 10 నిమిషాల వరకు (మొత్తం 10 నిమిషాలు ) విద్యుత్ లైట్లను స్వచ్ఛందంగా నిలిపి వేసుకుని నిరసనను తెలుపుతూ... కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగడుతూ.. ముస్లిం మైనార్టీలు వినూత్న నిరసనను తెలపాలని, తక్షణమే వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేసే%శీ%తవరకు తమ నిరసనలను విరమించే ప్రసక్తే లేదని యూనిట్ హెచ్చరించింది.. మంగళవారం ఖమ్మం నగరం లోని టీ ఎన్ జి ఓ ఫంక్షన్ హాలులో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఖమ్మం జిల్లా యూనిట్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అఖిల పక్ష రాజకీయ, ప్రజాసంఘాల నేతలు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఖమ్మం జిల్లా జె ఏ సి సభ్యులు మౌలానా మొహమ్మద్ సయీద్ అహ్మద్ ఖాస్మి, ఇల్యాస్, అజహరుద్దీన్, షేక్ అబ్దుల్ రషీద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, సిపిఎం ఖమ్మం కార్యదర్శి వై విక్రమ్ , బి ఆర్ ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సీపీఐ ఎంఎల్ (మాస్ లైన్)జిల్లా కార్యదర్శి గోగినెపల్లి వెంకటేశ్వర్లు, ఎంఎల్ పార్టీ కార్యదర్శి మధు, సేవాలాల్ సేన అధ్యక్షుడు కిషన్ నాయక్, మాల మహానాడు అధ్యక్షులు కొట్టే సుధాకర్, ముఫ్తీ జలాలుద్దీన్ ఖాస్మీ, ముహమ్మద్ సాదిక్, జైనుల్ అబిదీన్,లు మాట్లాడారు.

వక్ఫ్ సవరణ-2025 చట్టం రద్దు కోసం అఖిలపక్ష రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు ఏకమై ఐక్య న్యాయ పోరాటాలతో తమ హక్కులు సాదించుకుంటామని కేంద్రాన్ని వారు హెచ్చరించారు.

వక్ఫ్ అంటే ఇస్లామీయ పరిభాషలో ధార్మిక అవసరాల కోసం, లేదా ప్రజా సంక్షేమం కోసం అల్లాహ్ మార్గంలో దానం చేసిన ఆస్తి. అని కమిటీ తెలిపింది. ఒక వ్యక్తి తన వ్యక్తిగత ఆస్తిని దైవ మార్గంలో శాశ్వతంగా దానం చేయడం. ఆ ఆస్తిని అమ్మడం గాని స్వప్రయోజనాలకు వాడుకోవడానికి గాని ఏ మాత్రం ఆస్కారం ఉండదని అన్నారు... వక్ఫ్ భూములను సాధారణంగా మసీదుల నిర్మాణం, స్మశాన వాటికలు, మదర్సాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థల నిర్మాణం తదితర ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు మాత్రమే వాడుకునే అవకాశం ఉందని కూడా గుర్తు చేశారు.. వక్ఫ్ పరిరక్షణ ధార్మిక విధి. రాజ్యాంగ విలువలను పరిరక్షించడం ప్రతి పౌరుని కర్తవ్యం అని, ఈ కొత్త చట్టం రాజ్యాంగ అధికరణ 14,15,16,25,26, 300 ఏ కు విరుద్ధం అని,ఇది పూర్తి అప్రజాస్వామికమని కమిటీ పేర్కొంది. వక్ఫ్ తలుచుకుంటే ఎవరి ఆస్తినైన అక్రమించు కోగలదనే తప్పుడు ప్రచారం, సమాచారాన్ని వ్యాప్తి చేసి ప్రజల్లో అపోహలు సృష్టించే కుట్రకు ప్రయత్నం జరుగుతుందని తాము భావిసున్నామని అన్నారు. ఈ కొత్త చట్టంను రద్దు చేసి వందల సంవత్సరాల మసీదులకు, మదర్సాలకు, ఆశుర్ ఖాన, స్మశాన వాటికలకు, ఈద్గా, దర్గాలకు పత్రాలు సమర్పించాలని చెబుతుందని, ఇది సాధ్యపడే విషయమేనా? అని, ఇది రాజ్యాంగం కల్పించిన 26 వ నిబంధనకు విరుద్ధం కాదా ? అని వారు ప్రశ్నించారు.. ముస్లిం మైనారిటీలను విభజించే ఆలోచన దిశగా వ్యవరిహిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి చెక్ పెట్టేందుకు నిరసన కార్యక్రమాలలో భాగంగా విద్యుత్ లైట్లను ఆపి వేసే నిరసన కార్యక్రమాన్ని తలపెట్టినట్లు వారు వెల్లడించారు..

వక్ఫ్ సవరణ చట్ట%శీ%లో లోపాలు..ఉన్నాయని గత దశాబ్దాలుగా ఉన్న వక్ఫ్ ఆస్తులకు సంబంధించి వాటి ఆధారాలను చూపించి నమోదు చేయుటకు సవరణ చేయబడినదని, దీనిని వ్యతిరేకిస్తున్నామన్నారు..

ప్రస్తుతం దాత అల్లాహ్ పేరిట దానము చేయదలచితే తను ఐదు సంవత్సరాల పాటు ముస్లింలుగా ధ్రువీకరణ పత్రము అందించిన తర్వాత దానము చేయుటకు అర్హుడు అనే నిబంధనను పూర్తిగా తాము వ్యతిరేకిస్తున్నామని. పేర్కొన్నారు...

వక్ఫ్ ఆస్తుల నుండి సుమారు ఏడు శాతం ఆదాయం రాష్ట్ర ప్రభుత్వాలకు రెవెన్యూగా వస్తుందని, కేంద్ర ప్రభుత్వం తమ ఆధీనములో తీసుకునేందుకు ఇది కుట్ర కోణం అని వారన్నారు..

కేంద్ర ప్రభుత్వం...మన దేశంలో అతిపెద్ద మైనారిటీలపై వక్ఫ్ సవరణ చట్టం ద్వారా చేసిన కుట్ర.. ఇది అని, భవిష్యత్తులో క్రైస్తవ, జైను, సిక్కు తదితర మైనారిటీలపై కూడా కుట్ర కోణాలు ప్రదర్శించే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించే కుట్రచర్యలను తిప్పికొట్టేందుకు అందరూ సమిష్టిగా పోరాడాల్సిన అవసరం ఉందని, పిలుపునిచ్చారు..

సవరణ చట్టంలో అనేక లుసుగులు ఉన్నాయని, ఇది సాంకేతికంగా, తాత్కాలికంగా రూపొందించబడలేదని, అందుకే వక్ఫ్ ఆస్తులు కొల్లగొట్టడానికి చేసిన కేంద్ర ప్రభుత్వ కుట్ర ప్రయత్నాన్ని తిప్పి కొట్టే విషయంలో రెట్టింపు స్ఫూర్తితో మనమతా ముందుకు సాగాల్సిన అవసరం ఉన్నదని కోరారు. జిల్లా ప్రజలు కుల,మత, రాజకీయాలకు అతీతంగా కలిసి వచ్చి ఐక్యఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. నిరసన కార్యక్రమ విజయవంతం కోసం ఏకమౌవ్వాలని పిలుపునిచ్చారు. ఈవిలేఖరుల సమావేశంలో మౌలన హిదాయత్ అలీ ఖాస్మి, జె ఏ సి సభ్యులు ఎం ఏ జబ్బార్, జాక్ సభ్యులు చోటేబాబా, పి డి ఎస్ యు నేత ఆజాద్, తెలంగాణ పీపుల్స్ జాక్ కన్వీనర్ దేవిరెడ్డి విజయ్, తదితరులు పాల్గొన్నారు..

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**నక్కపల్లి సికె న్యూస్ ప్రతినిధి** మండల కేంద్రంలో జాతీయ రహదారి అనుకుని ఉన్న వారపు సంత ఎదురుగా ముందు ప్రయాణిస్తున్న ట్రాక్టర్ ను ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. దీంతో రహదారిపై పల్టీలు కొడుతూ గొర్రెల కాపరిని ఢీకొని ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మండలంలో సారిపల్లిపాలెం గ్రామానికి చెందిన గొర్రెల కాపరి మామిడి సత్తిబాబు (38) అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాక్టర్ డ్రైవర్ తోపాటు మరో ఇద్దరు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి.

క్షతగాత్రులు మండలంలో సీతంపాలెం గ్రామానికి చెందిన మడగా శ్రీను, ప్రసాదుల భాస్కర రావు, మేకల నాగేంద్రగా గుర్తించారు. వీరిని నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాద సమయంలో ట్యాంకర్ లారీ రాజమండ్రి నుండి విశాఖ వైపు, ప్రయాణిస్తుండగా అదే దారిలో వెళ్తున్న



ట్రాక్టర్ ను ఢీకొని ఆగకుండా వాహనంతో పాటు లారీ డ్రైవర్ పరారయ్యాడు.ప్రాథమిక చికిత్స అనంతరం క్షతగాత్రులను విశాఖ కెజిహేచ్ కు తరలించారు. సీ.ఐ కె. కుమార్ స్వామి నేతృత్వంలో కేసు నమోదు చేసి పరారీలో ఉన్న లారీ డ్రైవర్ కోసం గాలిస్తున్నారు..

# దళితులకు ఇచ్చిన కరెంట్ బిల్లులు రద్దు చేయాలి



**నక్కపల్లి సికె న్యూస్ ప్రతినిధి** నక్కపల్లి మండలం డొంకాడ దళితులకు విద్యుత్ అధికారులు, విద్యుత్ బిల్లులు ఇచ్చి,ఈ బిల్లు లు మే పదమూడవ తేదీ నాటికి చెల్లించాలని, లేకపోతే విద్యుత్ కనెక్షన్లు కట్ చేస్తామని, ఫీజు తొలగిస్తామని బెదిరిస్తున్నారు.

విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్ లు డొంకాడ వెళ్లి దళితులకు విద్యుత్ అధికారులు ఇచ్చిన బిల్లు లు పరిశీలించారు,ఏ బిల్లు కూడా అరవై,డెబ్బై యూనిట్లు విద్యుత్ వాడకం లేదని అలాంటిది దళితులు విద్యుత్ బిల్లులు ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు.

గత వైయస్సార్ సిపి ప్రభుత్వం దళితులకు, గిరిజనులకు నూట యాభై యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తారని, ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రెండు వందల యూనిట్లు వరకు ఉచితంగా దళితులకు, గిరిజనులకు ఉచిత విద్యుత్ అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదకొండు నెలలు అవుతున్నది.

వెంటనే కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన రెండు వందల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు, దళితులకు ఇచ్చిన విద్యుత్ బిల్లులు వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు, వీరంతా నిరుపేదలు రెక్కాడితే కానీ డొక్కాడని పేద దళితులు,వీరికి ఒక ఫ్యాన్, ఒక బల్బు మాత్రమే ఉన్నాయి అటువంటి వీరు విద్యుత్ బిల్లులు ఎలా చెల్లించగలరని సిపిఎం నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో యూ.ఆనందరావు,ఈ.సత్యనారాయణ,నూకేష్, అప్పారావు, సత్యవతి, కుమారి, అప్పలనర్స తదితరులు పాల్గొన్నారు